విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

బుధవారం 27 ఆగస్టు 2025   8 పేజీలు

అధికారం శాశ్వతం కాదు..

- ఇష్టానుసారంగా వైసీపీ కార్యకర్తల ఆస్తుల కూల్చవేత
- అధికార పార్టీ కనుసన్నల్లోనే పోలీసుల విధులు
- వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర-దర్శి : దర్శి నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వ అధికారం చేపట్టినప్పటి నుంచి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువకులు, కార్యకర్తల ఆస్తులపై కూటమి నాయకులు పోలీస్ అధికారులను అడ్డుపెట్టుకొని కూల్చివేతలకు పాల్పడుతున్నారని అలాంటి చర్యలు మంచి సంస్కృతి కాదని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు దర్శి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి అన్నారు. స్థానిక వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దర్శి నియోజకవర్గంలోని ముండ్లమూరు మండలం పసుపుగల్లు గ్రామంలో వైసిపి నాయకులు చింత శ్రీనివాసరెడ్డి షాపింగ్ కాంప్లెక్స్‌ను అక్రమంగా దౌర్జన్యంగా పోలీస్ అధికారులను అడ్డుపెట్టుకొని కూల్చారని అన్నారు. దర్శి మండలం తూర్పు విరాయపాలెంలో ముప్పరాజు శ్రీను నూతనంగా నిర్మించుకున్న భవనానికి కూడా ఆర్ అండ్ బి పరిధిలో ఉందని ఇటీవల అక్రమంగా తొలగించారని ఇలాంటి చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు శివప్రసాద్ రెడ్డి అన్నారు. ప్రజాస్వామ్యంలో అధికారం ఎవరికి శాశ్వతం కాదని ఆ విషయాన్ని కూటమి ప్రభుత్వం నాయకులకు గుర్తుంచుకోవాలని దర్శి నియోజకవర్గ ఇప్పటివరకు ఇలాంటి సంస్కృతి లేదని ఇటీవల తెలుగుదేశం పార్టీలో పోటీచేసిన నాయకులు కక్ష సాధింపులు చేసేందుకు రాజకీయాలకు రాదని రాలేదని ప్రజలకు సేవ చేసేందుకు వచ్చామని చెప్పుకోవడం చూస్తే ఈ చర్యలు ఏమిటని ప్రశ్నించారు. ప్రజా ప్రతినిధులకు తొత్తులుగా మారిన పోలీస్ శాఖ అధికారులు ఇదే అధికారం శాశ్వతం కాదని గుర్తుంచుకొని వారి బాధ్యతలు నిర్వర్తించాలని అక్రమంగా దౌర్జన్యంగా కూల్చివేతల్లో పాల్గొన్న అధికారులపై ఎస్పీ డీఐజీలకు ఫిర్యాదు చేయనున్నట్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. మహిళలు చిన్నపిల్లలు అడ్డువచ్చినప్పటికీ వారిని విచక్షణ రహితంగా కక్ష సాధింపుదారులతో మహిళల చూడకుండా ఈడ్చిపడేసి కూల్చివేతలకు పాల్పడ్డారని సభ్య సమాజం సిగ్గుపడేలా వారు చేసిన దుశ్చర్యలకు ప్రతి చర్యలు ఉంటాయని గుర్తుంచుకొని రాజకీయాలు చేస్తే బాగుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ పోచపల్లి వెంకాయమ్మ దర్శి ముళ్ళమూరు మండల పార్టీ అధ్యక్షులు వెంకటరెడ్డి అంజయ్య పాల్గొన్నారు.

సీపీఐ రాష్ట్ర కౌన్సిల్‌కు ప్రకాశం జిల్లా నుంచి ఐదుగురు ఎన్నిక

ఎంఎల్ నారాయణ

ఆర్ వెంకట్రావు

ఎస్‌డి యాసిన్

కేవీ కృష్ణగౌడ్

ఎం.విజయ

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : సీపీఐ 28వ రాష్ట్ర మహాసభలు మూడు రోజుల పాటు ఒంగోలులో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర సమితిని 101 మందితో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరిలో ప్రకాశం జిల్లాకు చెందిన నలుగురు కౌన్సిల్‌కు ఎంపిక కాగా ఆహ్వానితులుగా మరొకరు ఎంపికయ్యారు. వీరిలో సీపీఐ జిల్లా కార్యదర్శిగా ఉన్న ఎంఎల్ నారాయణ, మరొకరు ఆర్ వెంకట్రావు, ఎస్‌డి యాసిన్, కేవీ కృష్ణగౌడ్‌తో పాటు ఎం విజయ ఎన్నికైనట్లు మహాసభ ప్రకటించింది. మూడు రోజుల పాటు ప్రకాశం జిల్లాలో ఉత్సాహ భరితమైన వాతావరణంలో మహాసభలు విజయవంతంగా మిగతా 2 లో ...

సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా రెండోసారి ఎన్నికైన సింగరకొండ 2లో

ఘనంగా ఏఎంసీ చైర్మన్ మాలపాటి వెంకటరెడ్డి ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర-మార్కాపురం : వెనుకబడ్డ పశ్చిమ ప్రాంతానికి త్వరలో మంచిరోజులు రానున్నాయని అందులో భాగంగా పూలసుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణ పనులు పూర్తి కావడంతో పాటు మార్కాపురం జిల్లాగా రానుందని రాష్ట్ర విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. ఏఎంసీ చైర్మన్‌గా మాలపాటి వెంకటరెడ్డి ప్రమాణ స్వీకరోత్సవ కార్యక్రమం సోమవారం సాయంత్రం అభిమానుల కోలాహలం మధ్య ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మంత్రులు రవికుమార్, డోలా బాల వీరాంజనేయస్వామిలు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దీర్ఘకాలిక ప్రణాళికతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు శాయశక్తులా కృషి చేస్తున్నారని అన్నారు. గత ఐదు సంవత్సరాల వైసీపీ పాలనలో రాష్ట్రం అధోగతిపాలైందని ఫలితంగా రాష్ట్ర పరిస్థితి సంక్షోభంలోకి కూరుకుపోయిందని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగలేనప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు మిగతా 2 లో ...

ఎరువులు కొరత లేకుండా చర్యలు

- కలెక్టర్ జె.వెంకటమురళి
- యజాలిలో విద్యార్థులతో కలిసి కలెక్టర్ మధ్యాహ్న భోజనం

విశాలాంధ్ర - కర్లపాలెం : ఎరువులు,పురుగు మందులు కొరత లేకుండా ప్రతి రైతుకు అందేలా చర్యలు తీసుకున్నామని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. మండలంలోని నల్లమోతువారిపాలెం,యాజలి,దుండివారిపాలెం గ్రామాలలో మంగళవారం ఆయన విస్తృతంగా పర్యటించారు. రైతులకు అవసరమైనంత ఎరువులు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ చెప్పారు.కర్లపాలెం మండలం మన గ్రోమర్ ఎరువులు,పురుగుమందుల దుకాణాన్ని ఆయన ఆకస్మికంగా పరిశీలించారు.దుకాణంలోకి వెళ్లి ఇప్పటి వరకు వచ్చిన ఎరువులు,విక్రయాలపై ఆరా తీశారు.యూరియా, డిఏపి కావాలని రైతుల నుంచి డిమాండ్ ఉందని చెప్పడంతో దుకాణానికి సంబంధించిన గోదామును కలెక్టర్ పరిశీలించారు.కర్లపాలెం మండలానికి విడుదలైన ఎరువులు, పురుగుమందులు, దుకాణంలో ఉన్న నిల్వలను ఆయన పరిశీలించారు. 500 టన్నుల యూరియా అవసరం కాగా, 950 టన్నుల యూరియాను ప్రభుత్వం ఇచ్చిందన్నారు.రైతులకు అవసరమైనన్ని విత్తనాలు,యూరియా,డిఏపి సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు.ఎక్కడైనా కృత్రిమ కొరత సృష్టించిన వారిపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు.ఖరీఫ్ సీజన్లో సమృద్ధిగా విత్తనాలు,ఎరువులను అందుబాటులో ఉంచామన్నారు.

- బ్లాక్ బర్లీ పొగాకును ప్రభుత్వం ప్రకటించిన మాదిరిగా రైతుల నుంచి కొనుగోలు చేస్తామని కలెక్టర్ స్పష్టం - మిగతా 2 లో

ఇది మహిళల పండుగ - గొట్టిపాటి లక్ష్మి 2లో

భక్తిశ్రద్ధలతో చవితి వేడుకలు జరుపుకోవాలి : ఎస్పీ 3లో

నేరాల నియంత్రణకు 'డేగ కన్ను'లా పనిచేస్తున్న పోలీస్ డ్రోన్లు 4లో

సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా రెండోసారి ఎన్నికైన సింగరకొండ

విశాలాంధ్ర - బాపట్ల : సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా బాపట్ల జిల్లాకు కార్యదర్శి తన్నీరు సింగరకొండ రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఒంగోలులో జరిగిన భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ 28వ రాష్ట్ర మహాసభల్లో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా సింగరకొండను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సింగరకొండ మాట్లాడుతూ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా ఎంపిక చేసినందుకు ధన్యవాదాలు చెబుతూ పార్టీలో ఇచ్చిన కర్తవ్యాన్ని నమ్మకంగా విశ్వాసంగా పని చేస్తానని తెలిపారు. అదేవిధంగా బాపట్ల జిల్లాలో తీర ప్రాంతం ఎక్కువగా ఉందని సిఆర్‌జెడ్ నిబంధన ప్రకారం పర్యట ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి నిధులు కేటాయించి అభివృద్ధి చేసి బాపట్ల జిల్లా అభివృద్ధికి ప్రజలకు మంచి జరిగేలా ప్రత్యక్షంగా పరోక్షంగా దోహద పడటానికి ఉద్యమాలు చేస్తానని తీర్మానం చేశారు. రెండోసారి ఎన్నికైన సింగరకొండను సీపీఐ శ్రేణులు పార్టీ శ్రేయోభిలాషులు అభినందనలు తెలిపారు.

లక్ష్మీ సాయి ఎరువుల దుకాణం తనిఖీ

విశాలాంధ్ర - తర్లుపాడు :
తర్లుపాడు మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ సాయి ట్రేడర్స్ ఎరువుల దుకాణాన్ని మంగళవారం తర్లుపాడు తహసిల్దార్ కేకే కిషోర్ కుమార్, మండల వ్యవసాయ అధికారిని పి జోష్ణ దేవి ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. గోడౌన్‌లోని యూరియా నిల్వలను పరిశీలించారు. యూరియా 36 ఎంటి రైతులకు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఎమ్మార్పీ ధరకు మించి అమ్మితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్టాక్ నిల్వలను, స్టాక్ బోర్డులో ప్రతిరోజు అప్డేట్ చేయాలని సూచించారు.

మాలపాటి వెంకటరెడ్డి ప్రమాణ స్వీకారం

(మొదటిపేజీ తరువాయి)

ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను ఒక్కొక్కటిగా అమలు పరుస్తూ ముందుకెళ్తున్నారని అన్నారు. తల్లికి వందనం, ఆర్టీసి బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం ఉచిత గ్యాస్ తదితర పథకాలు దిగ్విజయంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు జరుపుతుందని అన్నారు. ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నారని అన్నారు. ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్ కమిటీ రైతాంగ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయాలని అంటూ చైర్మన్ వెంకటరెడ్డిని అభినందించారు. నూతన వ్యవసాయ కమిటీ చైర్మన్ మాలపాటి వెంకటరెడ్డి మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో వ్యవసాయ కమిటీ బాధ్యతలు అప్పచెప్పారని, రైతులకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారి సమస్యలు పరిష్కరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు ఎం అశోక్‌రెడ్డి, బీఎన్ విజయ్‌కుమార్, వైపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి ఎరిక్షన్‌బాబు, టీడీపీ వాణిజ్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు. ఏఎంసీ వైస్ చైర్మన్‌గా దొండపాటి వెంకటేశ్వర్లుతో పాటు పలువురు డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ముందు మాలపాటి వెంకటరెడ్డి తన నివాసం నుంచి, వైస్ చైర్మన్ దొండపాటి వెంకటేవ్వర్లు ఇండస్ట్రియల్ ఎస్టేట్ నుంచి తమ అనుచరగణంతో ప్రదర్శనగా వ్యవసాయ మార్కెట్‌కు చేరుకున్నారు.

ప్రకాశం జిల్లా నుంచి ఐదుగురు ఎన్నిక

(మొదటిపేజీ తరువాయి)

జరిగాయి. సీపీఐ పార్టీ ఏర్పడి 100 సంవత్సరాలు అయిన నేపథ్యంలో ఇప్పటి వరకు ఒంగోలులో రాష్ట్ర మహాసభలు నిర్వహించలేదు. ఈ నేపథ్యంలో 28వ రాష్ట్ర మహాసభలు ఒంగోలులో నిర్వహించాలని నిర్ణయం తీసుకోవడంతో సీపీఐ శత జయంతి ఉత్సవాలు జరుగుతున్న నేపథ్యంలో రాష్ట్ర మహాసభలను జిల్లా నాయకత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. అదే విధంగా గతంలో ఎన్నడూ జరగని విధంగా రాష్ట్ర మహాసభలను ఒంగోలులో ఘనంగా నిర్వహించారు. ఈ నెల 23వ తేదీన వేలాది మందితో భారీ ప్రదర్శన నిర్వహించి అనంతరం ఎస్‌జిఎస్‌వి కళ్యాణ మండపంలో రెండు రోజుల పాటు ప్రతినిధుల సభ జరిగింది. సోమవారం సాయంత్రం మహాసభలో 101 మందితో సమితిని రాష్ట్ర సమితిని ఎన్నుకున్నారు. వీరిలో ప్రకాశం జిల్లాకు ఐదుగురు కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికయ్యారు.

ఇది మహిళల పండుగ

- స్త్రీశక్తి సూపర్ సక్సెస్ పండుగ
- చంద్రన్నకు వందనం, అభివందనం
- నేను చూడని పదవులు కాదు, మాకు పదవులు కొత్త కాదు
- పదవి లేకపోయినా ప్రజల కోసం పనిచేస్తా
- దర్శిని అభివృద్ధి పదంలో నడిపిస్తా
- బొట్లపాలెం ఎన్నికల బూత్ వద్ద బీసీ మహిళలపై దాడి నన్ను కలిచి వేసింది
- నాకోసం మీరు నిలబడ్డారు.. మీకోసం నేను నిలబడతా
- డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ హామీ

విశాలాంధ్ర-దర్శి :
ప్రతి మహిళామ్మ తల్లి చంద్రన్నకు వందనం పాదాభివందనం. స్త్రీ శక్తి పథకాన్ని మాకు అందించి ఇచ్చి మాట నిలుపుకున్న చంద్రబాబుకు జేజేలు. మహిళలకు భరోసాని ఇచ్చావు, మాలో ఆత్మస్థైర్యాన్ని పెంచావు, మహిళలకు ఇచ్చిన ప్రతి హామీ అమలు చేశావు. కుటుంబ పెద్దగా మాకందిస్తున్న అండదండలకు కూటమి పాలన పది కాలాలపాటు కొనసాగాలని మనసార కోరుకుంటున్నాము. మా మహిళామ్మ తల్లుల అండదండలు ఎల్లప్పుడూ మీకు ఉంటాయని మహిళల తరఫున మీకు హామీ ఇస్తున్నాము. స్త్రీ శక్తి గ్రాండ్ సక్సెస్ అయిన సందర్భంగా ఏర్పాటుచేసిన కృతజ్ఞత సభకి తరలివచ్చిన మహిళా మణులకు దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. స్థానిక చౌటపాలెం రోడ్ లోని ఆర్ అండ్ బి బంగ్లాలో స్త్రీశక్తి పథకం గ్రాండ్ సక్సెస్ సభ కు పెద్ద ఎత్తున మహిళలు తరలివచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ నేను పదవుల కోసం రాలేదు, ఇప్పుడు పదవుండి పనిచేయడం లేదు. నన్ను నమ్ముకున్న ప్రజల కోసం నాకు అండగా ఉన్న మహిళామ్మ తల్లుల కోసం ప్రజల హృదయాలు గెలిచిన నేను మీ సేవకురాలుగా దర్శిని అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో ముందుకు నడుస్తున్నాను, మీరందరూ నన్ను ముందుండి నడిపిస్తున్నారు. మీ యొక్క అభిమానాన్ని మీ యొక్క ప్రేమను నేను ఎన్నటికీ మర్చిపోలేను. మేము చూడని పదవులు లేవు, గ్రామ సర్పంచ్ నుండి ఎమ్మెల్యే, మంత్రి, జడ్పీ చైర్మన్ అన్ని మా కుటుంబంలో ఉన్నాయి. నేను ఎన్నికలకు 40 రోజులు ఉండగా వచ్చినప్పటికీ దర్శి ప్రజలు గొట్టిపాటి కుటుంబం పై ఉన్న నమ్మకంతో నాకు లక్ష ఓట్లు వేసి నన్ను గెలిపించేందుకు కృషి చేశారు, అది నేను మర్చిపోను. వైసిపి కుట్రలు కుతంత్రాలు కులాల మధ్య చిచ్చు పెట్టడం, ప్రలోభాలు పెట్టి ఘర్షణ వాతావరణం సృష్టించి రిగ్గింగులు చేసి స్వల్ప తేడాతో ఓడి గెలిచారు, అయినా నేను ప్రజల్లో గెలిచాను, మన ప్రభుత్వం ఏర్పడింది. నాకు చేతనైనంత వరకు దర్శి అభివృద్ధికి కృషి చేస్తానని ఈ సందర్భంగా మహిళామ్మ తల్లులకు మాట ఇస్తున్నాను. గత ఎన్నికల పోలింగ్ రోజున పోలీసుల సాక్షిగా మన నియోజకవర్గంలో బొట్లపాలెం గ్రామంలో బీసీ మహిళలపై కత్తులతో వైసిపి మూకలు దాడి చేశారు. నేను వారికి అండగా బూతు దగ్గరికి వెళ్లి కూర్చుంటే నా మెడ పై కత్తి పెట్టారు. పోలీసులు ప్రేక్షక పాత్ర వహించారు, దాడులు చేసిన వారు దాడులు చేయించిన వైసీపీ పెద్దలు యదేచ్ఛగా తిరుగుతున్నారు. అయినా నేను కక్ష సాధింపులకు వెళ్లదలుచుకోలేదు. మాది అభివృద్ధి మంత్రం ప్రజలకు మేలు చేయాలన్న తలంపు ఆనాడు నిర్ణయించుకున్నాను. నాకోసం మహిళలు దాడులు ఎదుర్కొన్నారు, నా కోసం నిలబడ్డారు. నేను వారి కోసం నిలబడాలి గెలుపు ఓటములు కాదు ప్రజలు ప్రజల అభిమానం ముఖ్యమని భావించాను. నేనైతే ఒక్కటి విశ్వసిస్తున్నాను నాకు ఈ నియోజకవర్గంలోని 70 శాతం మంది మహిళలు ఓట్లు వేశారని నమ్ముతున్నాను అన్నారు. ఈ కార్యక్రమం లో నియోజకవర్గం లో మాజీ శాసన సభ్యులు నారపుశెట్టి పాపారావు, యువ నాయకులు కడియాల లలిత్ సాగర్, ఎ ఎం సి చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావు, మండల పార్టీ అధ్యక్షులు మరెళ్ల వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షులు పుల్లల చెరువుచిన్న, శోభరాణి, పి ఎ సి ఎస్ అధ్యక్షులు కె శేఖర్ బాబు, పనిదపు వెంకట్రామయ్య, మండల పార్టీ అధ్యక్షులు మరెళ్ల వెంకటేశ్వర్లు, మోడీ ఆంజనేయులు, పిడతల నేమిలయ్య, కూరపాటి శ్రీను, మేడం వెంకటేశ్వరరెడ్డ్, దర్శి టౌన్ పార్టీ అధ్యక్షులు చిన్నా, పి ఎ సి ఎస్ ఛైర్మెన్‌లు పాల్గొన్నారు.

జడ్పీ ఉన్నత పాఠశాలలో 'చవితి - ప్రకృతి'

విశాలాంధ్ర - తర్లుపాడు : మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులు మంగళవారం సృజనాత్మకంగా చవితి - ప్రకృతి కార్యక్రమాన్ని స్వచ్ఛభారత్ - స్వచ్ఛ ఆంధ్ర,స్వచ్ఛ - పాఠశాల అనే నినాదంతో వినాయక మట్టి విగ్రహాలను బంకమట్టితో రూపొందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముత్తోజు సుధాకర్ సూచనల మేరకు, విద్యార్థులు జట్లుగా ఏర్పడి బంకమటితో ఎంతో సృజనాత్మక నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ వినాయకుని విగ్రహాలను రూపొందించారు. స్వతంత్రోదమ చరిత్రలో గణేష్ చతుర్దశి పాత్ర, ప్రకృతి పరంగా, పర్యావరణహితంగా పండుగ జరిపే విధానాలను ఉపాధ్యాయులు విద్యార్థులకు సవివరంగా తెలియజేశారు. బంక మట్టితో చేసిన విగ్రహాలనే తాము పూజిస్తామని ప్లాస్టర్ ఆఫ్ పారిస్ రంగు రంగుల విగ్రహాల వాడకాన్ని తగ్గించి కాలుష్య రహితంగా పండుగను నిర్వహిస్తామని ప్రతిన బునారు. అనంతరం మృణ్మయ కళానైపుణ్యాన్ని ప్రదర్శించిన 10 మంది బాల కళాకారులకు ప్రత్యేక బహుమతులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముత్తోజు సుధాకర్, సిబ్బంది బహుకరించారు.

ఎరువులు కొరత లేకుండా చర్యలు

(మొదటిపేజీ తరువాయి)

చేశారు. తొలుత కర్లపాలెం నల్లమోతువారిపాలెంలోని ఎఫ్‌సిఐ గోదాములో ఏర్పాటు చేసిన పొగాకు కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని బ్లాక్ బర్లీని కొనుగోలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వచ్చిందన్నారు. బయ్యర్లు రైతుల పట్ల కఠినంగా వ్యవహరించరాదని, దయాహృదయం కలిగి ఉండాలని సూచించారు. రైతులకు నష్టం లేకుండా పొగాకు కొనుగోలు చేయడానికి ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటుందన్నారు.

- యాజిలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. మధ్యాహ్న భోజన పథకాన్ని ఆయన పరిశీలించడంతోపాటు విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. విద్యార్థులకు వండిన భోజనాన్ని ఆయన స్వయంగా తిని విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు మీరు బాటలు వేయాలని ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు.

- ప్రజల ఆరోగ్యం దృష్ట్యా సేంద్రియ వ్యవసాయం సాగు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. రసాయన ఎరువులు,పురుగుమందులు వాడకాన్ని తగ్గించాలని కోరారు.

- స్వామిత్వ సర్వే పక్కాగా చేయాలని కలెక్టర్ తెలిపారు. కర్లపాలెం మండలం దుండివారిపాలెం గ్రామంలో స్వామిత్వ సర్వే ప్రక్రియను క్షేత్రస్థాయిలో ఆయన పరిశీలించారు. జిల్లావ్యాప్తంగా 211 గ్రామాలలో సర్వే జరుగుతుండగా సాంకేతిక యంత్రాల అవసరతను అడిగి తెలుసుకున్నారు.

- అంగన్వాడీ కేంద్రంలో ఆటపాటలతో విద్య బోధన జరగాలని కలెక్టర్ వెంకట మురళి సూచించారు. కర్లపాలెం మండలం కర్లపాలెం ఎంఎన్ రాజుపాలెంలోని కోడ్ నెంబర్-128 అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రీ స్కూల్ నిర్వహణపై ఆరా తీశారు. ఆరేళ్ల లోపు చిన్నారులకు పౌష్టిక ఆహారం పంపిణీ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఆర్డిఓ పి.గ్లోరియా, వ్యవసాయ శాఖ ఏడి అన్నపూర్ణ,జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్ రావు, మార్క్ ఫెడ్ ఏడి కరుణశ్రీ,మహిళ శిశు సంక్షేమ శాఖ పిడి రాధా మాధవి ఉన్నారు.

భక్తిశ్రద్ధలతో చవితి వేడుకలు జరుపుకోవాలి

జిల్లా ఎస్పీ తుషార్ డూడి

విశాలాంధ్ర – బాపట్ల : జిల్లా ప్రజలకు, పోలీస్ సిబ్బందికి, పాత్రికేయులకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.బుధవారం జరగబోయే వినాయక చవితి పర్వదినాన్ని జిల్లా ప్రజలు భక్తి శ్రద్ధలతో,ఆనందోత్సాహాల మధ్య,మత సామరస్యాన్ని పాటిస్తూ ఘనంగా జరుపుకోవాలని సూచించారు.ఈ వినాయక చతుర్థి ప్రతి ఒక్కరి జీవితాల్లో సకల శుభాలు కలిగించాలని,ఎటువంటి విఘాతం లేకుండా ప్రజల తలపెట్టిన కార్యాలు సాఫల్యం పొందాలని,సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా,ప్రశాంతమైన వాతావరణంలో పండుగలు జరిగేలా పోలీస్ శాఖ పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టినట్లు తెలిపారు.ప్రజలు తప్పనిసరిగా పోలీస్ శాఖ సూచనలు, ఆదేశాలను పాటించాలని సూచించారు.ఎక్కడైనా అవాంఛనీయ సంఘటనలు తలెత్తితే వెంటనే సంబంధిత పోలీస్ అధికారులకు లేదా డయల్ 100,112 నంబర్లకు కాల్ చేసి సమాచారం అందించాలని కోరారు.వినాయక మండపాల ఏర్పాట్లలో కమిటీ సభ్యులు నిబంధనలు కచ్చితంగా పాటించేలా చర్యలు తీసుకోవాలని,వినాయక చవితి రోజు నుండి నిమజ్జనం వరకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులను ఆదేశించారు.

నడిగడ్డ గ్రామంలో విజిలెన్స్ అధికారుల దాడులు

విశాలాంధ్ర-త్రిపురాంతకం : త్రిపురాంతకం మండలంలోని నడిగడ్డ గ్రామంలోని ఎరువులు పురుగుమందుల దుకాణాలపై విజిలెన్స్ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. గ్రామంలో వున్న మాధవి ట్రేడర్స్, జైష్ణవి ట్రేడర్స్‌లో తనిఖీలు చేసారు. తనిఖీలో స్టాక్ రిజిస్టర్లు,నిల్వ చేసిన ఎరువులను పరిశీలించారు. ఈ దాడులు మండలం వ్యవసాయ అధికారి సంగమేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ సిఐ రాఘవరావు, డిసిటీ ఓ రామారావు, విజిలెన్స్ ఎఓ శివనాగ ప్రసాద్ నిర్వహించారు. మాధవి ట్రేడర్స్ నుండి 23718 రూపాయలు యూరియా సీజ్ చేయడం జరిగింది. జైష్ణవి ట్రేడర్స్ లో అనుమతి పత్రాలు సరిగలేని కారణంగా 9,300797 రూపాయల విలువ చేసే వివిధ రకాల ఎరువులను నిలుపుదల చేయడం జరిగింది అన్నరు. ఈ దాడులు డిజిపి, రీజనల్ విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారి శ్రీనివాసరావు ఆదేశాలమేరకు నిర్వహించడం జరిగిందన్నారు. యూరియా కొరత సృష్టించిన, నల్ల మార్కెట్‌కు తరలించిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వి ఆర్ ఓ కృష్ణ రెడ్డి, కానిస్టేబుల్ రవి సురేష్ పాల్గొన్నారు.

ఘనంగా మదర్ థెరిస్సా జయంతి

విశాలాంధ్ర-సి ఎస్ పురం : కదిరి బాబురావు వ్యవసాయ కళాశాలలో మదర్ థెరిస్సా జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా కళాశాల డీన్ డాక్టర్ పి వీరన్న గౌడ్ మదర్ థెరిస్సా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డీన్ వీరన్న గౌడ్ మాట్లాడుతూ పేదల సేవలో తరించిన మానవతా మూర్తి జీవితాన్ని అభాగ్యుల కోసం త్యాగం చేసిన త్యాగమూర్తి మదర్ థెరిస్సా అని అన్నారు. సేవ యొక్క ఫలితం సంతృప్తి అంటూ సమాజసేవకే తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయురాలి సేవలను గుర్తు చేసుకుంటూ ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి పంటకు బీమా చేయించుకోవాలి

వ్యవసాయ అధికారి తిరుమలరావు

విశాలాంధ్ర-ముండ్లమూరు : రైతులు తాము వేసిన అన్ని రకాల పంటలకు పంట బీమా చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఏ తిరుమలరావు అన్నారు. మండలంలోని వేముల, వేముల బండ గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ఈ పంట వలన అనేక లాభాలు ఉన్నాయని, పంట బీమా, పంట నష్టపరిహారం, అన్ని పథకాలు వర్తిస్తాయన్నారు.కౌలు రైతులందరూ కౌలు కార్డు పొందాలన్నారు. కౌలు రైతులకు కూడా అన్నదాత సుఖీభవ పథకం వర్తిస్తుందన్నారు. పంట భీమా నమోదుకు ఆగస్టు 31వ తేదీ చివరి తేదీ అని తెలిపారు. బ్యాంకుల ద్వారా పంట రుణాలు పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి గజ్జెల ఆదెమ్మ సుబ్బారెడ్డి, గ్రామ వ్యవసాయ సహాయకులు తిప్పే స్వామి, బాజీ, సువర్చల పాల్గొన్నారు.

సామాజిక బాధ్యత కలిగిన వ్యక్తి జగన్

మండల విద్యాశాఖ అధికారి అచ్యుత సుబ్బారావు

విశాలాంధ్ర – తర్లుపాడు : మండలంలోని జగన్నాధపురం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు పడుతున్న త్రాగునీటి సమస్యను గమనించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు కశెట్టి జగన్ బాబు దాతల సహకారంతో 15000 రూపాయల విలువ గల ఆక్వా గార్డ్‌ని మంగళవారం మండల విద్యాశాఖ అధికారి అచ్యుత సుబ్బారావు,తుమ్మలచెరువు కాంప్లెక్స్ చైర్మన్ వై.శ్రీనివాసరావు టెంకాయ కొట్టి, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి, పాఠశాలలో విద్యార్థుల దాహార్తిని తీర్చారు. మండల విద్యాశాఖ అధికారి అచ్యుత సుబ్బారావు మాట్లాడుతూ జగన్ సామాజిక బాధ్యతతో ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేస్తుంటారని అన్నారు.జగన్ ఎక్కడున్నా, ఏ స్కూల్లో పనిచేసిన నిరంతరం పాఠశాలకు, పిల్లల అభివృద్ధికి తోడ్పడుతుంటారని అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జగన్ బాబు మాట్లాడుతూ ఒంగోలు వాస్తవ్యులు శ్రీ బొగ్గవరపు జయ రామారావు, శ్రీమతి సరోజినీ ఇందుకు సహకరించారని తెలిపారు. వారికి ఉన్నంతలో నిరంతరం సేవ చేయాలని ఉద్దేశం గల దంపతులని అన్నారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ జగన్ సార్ గొప్ప సామాజిక కార్యకర్త అన్నారు.ఈ మధ్యనే తుమ్మలచెరువు వెళ్లే మార్గం అంతా చిల్లకంపను తన సొంత నిధులతో తొలగించడం జరిగిందని అన్నారు. అంతేకాకుండా తెలుగులో వెనకబడ్డ పిల్లలందరికీ ప్రత్యేకమైన బుక్కును తయారుచేసి అందరికీ ఉచితంగా ఇవ్వడం గొప్ప విషయం అని అన్నారు.అలాగే విద్యార్థులకు విద్యా సామాగ్రి అనగా పలకలు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, స్టీల్ ప్లేట్లు గ్లాసులు ఇలా ఎన్నో రకాలుగా వారికి ఉచితంగా అందించడం గొప్ప విషయం అన్నారు. ఉపాధ్యాయిని ఎం.అనూష, పాఠశాల చైర్మన్ తంగిరాల అనిల్ పాల్గొన్నారు.

ఈ-క్రాప్ నమోదు చేసుకోవాలి

విశాలాంధ్ర -వెలిగండ్ల : మండలంలోని హుస్సేన్ పురం, కొట్టాలపల్లి గ్రామాలలో వ్యవసాయ శాఖ వారి ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారిణి తమ్మినేని శిల్ప మాట్లాడుతూ ప్రతి రైతు పంట చేసిన తర్వాత ఈ క్రాప్ బుకింగ్ చేసుకోవాలని తెలిపారు. అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ పథకానికి అర్హత పొందాలంటే ప్రతి రైతు ఆధార్ భూమికి అనుసంధానం చేసుకోవాలని తెలిపారు. క్రాప్ ఇన్సూరెన్స్ చేసుకోవడానికి ఆగస్టు 31 వరకు సమయం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ భాగ్యలక్ష్మి, గ్రామ వ్యవసాయ శాఖ సహాయకులు షేక్ అజార్, కె. స్టీఫెన్ పశుసంవర్ధక శాఖ సహాయకురాలు వి. రత్నబాబు పాల్గొన్నారు. రైతులు పాల్గొన్నారు.

ఎస్ఎస్ఎల్‌లో ఘనంగా కల్చరల్ ఫెస్ట్

విశాలాంధ్ర – ఒంగోలు : స్థానిక మంగమూరు రోడ్డులోని ఎస్ఎస్ఎన్ జూనియర్ కళాశాలలో యుఫోరియా కల్చరల్ ఫెస్ట్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా 2025లో ఎంపీసీ విభాగంలో జిల్లా ఫస్టు వచ్చిన నల్లూరి సావినీకి 25 వేల చెక్కును బహుమతి ప్రధానం చేశారు. ప్రతిభ చూపించిన మరో 17 మంది విద్యార్థులు కూడా నగదు బహుమతిని. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా విద్యార్థులు బాగా చదివి, ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరారు. కళాశాలలో ఉత్తమ విద్యకు సహకరిస్తున్న ఎస్ఎస్ఎన్ కళాశాల లెక్చరర్లకు, స్టాఫ్‌ను ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాల సంబరాలు అంబరాన్ని అంటాయి. కళాశాల ప్రిన్సిపల్ శివానందరెడ్డి మాట్లాడుతూ బాగా చదువుకునే విద్యార్థులకు కళాశాల యాజమాన్యం నుండి మంచి ప్రోత్సాహం ఎల్లప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు. జేఈఈ మెయిన్స్ లో 99 శాతం మార్కులు సాధించిన విద్యార్థులకు లక్ష రూపాయల బహుమతి ప్రధానం చేస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

ఎరువులు దుకాణాలను ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల తనిఖీ

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలోని పెదారికట్ల ఎదుర్లపాడు గ్రామాల్లోని ఎరువులు పురుగుమందుల దుకాణాలను మంగళవారం మండల ఎన్ఫోర్స్మెంట్ అధికారులు దర్శి వ్యవసాయ సహాయ సంచాలకులు కే బాలాజీ నాయక్ ,మండల వ్యవసాయ అధికారి కే ప్రకాష్ రావు, మండల తహసిల్దార్ ఆవుల సురేష్ ,ఎస్ఐ ముల్లా మహమ్మద్ లు మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పెదారికట్ల లోని భాగ్యలక్ష్మి ట్రేడర్స్ లో ఓ ఫామ్ ఇంక్లూజన్ లేకుండా ఉన్న 2 లక్షల 27, 800 విలువచేసే సల్ఫేట్ ఎం ఓ పి పొటాష్ ఎరువులను సీజ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోనీ ఎరువుల దుకాణాలలో ఇటువంటి సంఘటనలు జరిగితే ఆ దుకాణాలను సీజ్ చేసి లైసెన్సులు రద్దుచేసి వారిపై శాఖపరమైన కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. దుకాణాల యజమానులు రికార్డులు ,బిల్లు పుస్తకాలు ఎప్పటికప్పుడు అప్డేట్ చేసు కోవాలని దుకాణాలపై ఎటువంటి ఫిర్యాదులు వచ్చిన ఎరువులను ఎరువులను అధిక ధరలకు విక్రయించిన వారిపై కేసు నమోదు చేసి వారి లైసెన్సులను రద్దు చేస్తామని హెచ్చరించారు.

స్వామిత్వ సర్వే పారదర్శకంగా నిర్వహించాలి

ఎంపీడీవో ఎల్ బ్రహ్మయ్య

విశాలాంధ్ర-పామూరు : స్వామిత్వ సర్వే పారదర్శకంగా ఉండాలని ఎంపీడీవో ఎల్ బ్రహ్మయ్య అన్నారు. మంగళవారం మండలంలోని కంబాలదిన్నె గ్రామంలో జరుగుతున్న స్వామిత్వ సర్వేను ఆకస్మిక తనిఖీ ఆయన చేశారు. అలసత్వం చేయకుండా సమగ్రంగా సర్వే నిర్వహించి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అనంతరం సచివాలయం సందర్శించి రికార్డులను పరిశీలించారు. సమయపాలన పాటించి ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలన్నారు.

యూరియా అక్రమ నిల్వలపై తనిఖీలు

విశాలాంధ్ర- వెలిగండ్ల : మండలంలో ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు మంగళవారం మండలంలోని ఎరువుల దుకాణాలలో తనిఖీలు నిర్వహించారు. యూరియా కొరతపై రైతులు ఆందోళన దృష్ట్యా ఎరువుల నిల్వల పై నిగా పెట్టాల్సిందిగా సంయుక్త కలెక్టర్ ఇచ్చిన ఆదేశాల మేరకు తహసిల్దార్ ఎన్.వాసు, ఏవో టి.శిల్పా, ఎస్సై కృప పావని తనిఖీలు చేశారు. దుకాణంలోని నిల్వలు, రిజిస్టర్‌లో వివరాలు పరిశీలించారు. అధిక ధరలకు అమ్మిన, అనధికారంగా నిల్వచేసిన, కృతిమ కొరత సృష్టించిన లైసెన్సులు రద్దు చేయాల్సి వస్తుందని వ్యాపారులను హెచ్చరించారు. వె లిగండ్లలోని మూడు దుకాణాలను ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు తనిఖీ చేశారు.

విశాలాంధ్ర epaper.visalaandhra.com బుధవారం 27 । ఆగస్టు । 2025

దివ్యాంగుల జీవితాలతో రాజకీయం వద్దు

బి.ఆర్ గౌస్

విశాలాంధ్ర-ఒంగోలు : రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం దివ్యాంగులతో రాజకీయం చేస్తూ అనర్హత పేరుతో వారి పెన్షన్లను తొలగించడం దారుణం అని, కూటమి ప్రభుత్వానికి దివ్యాంగులపై మానవత్వం లేకుండా పోయిందని, కనీసం కనికరం లేకుండా వారి పొట్ట కొట్టాలని చూడటం దారుణమని ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త బి.ఆర్ గౌస్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గౌస్ మాట్లాడుతూ వికలాంగుల జీవితాల్లో వెలుగులు నింపుతామని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం వారి జీవితాల్లో వెలుగుల నింపాల్సింది పోయి చీకటి నింపడం దుర్మార్గమని, అనర్హుల కింద అర్హులైన దివ్యాంగుల పెన్షన్లు తొలగించాలని చూడటం అన్యాయమని అన్నారు.

నేరాల నియంత్రణకు 'డేగ కన్ను'లా పనిచేస్తున్న పోలీస్ డ్రోన్లు

ప్రకాశం జిల్లా ఎస్పీ దామోదర్

విశాలాంధ్ర -ఒంగోలు : నేరాల నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాల నివారణ, ట్రాఫిక్ నియంత్రణ వంటి కీలక పోలీసింగ్ విభాగాల్లో డ్రోన్ కెమెరాలను వినియోగిస్తూ సమర్థవంతమైన నిఘాను కొనసాగిస్తున్నామని ప్రకాశం జిల్లా ఎస్పీ శ దామోదర్, తెలిపారు. మార్కాపురం రూరల్ మండలం, కోలభీమునిపాడు గ్రామానికి చెందిన బి. పోలిరెడ్డి మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో అత్యాధునిక డి జె ఐ ఏఐఆర్ 3ఎస్ మోడల్ డ్రోన్ కెమెరాను జిల్లా ఎస్పీకి అందచేసినారు. పోలీస్ శాఖకు ఇది ఎంతో ఉపయోగపడుతుందని, సామాజిక బాధ్యత, సేవా స్ఫూర్తితో పోలీస్ శాఖకు ఒక డ్రోన్‌ను బహూకరించడం అభినందనీయమని జిల్లా ఎస్పీ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఆ డ్రోన్ ను

మార్కాపురం రూరల్ పోలీస్ స్టేషన్‌కు జిల్లా ఎస్పీ అందచేశారు. డ్రోన్ కెమెరాలు "డేగ కన్ను"లా పనిచేస్తాయని జిల్లా ఎస్పీ గారు తెలిపారు. జిల్లాలో నేరాల నియంత్రణలో భాగంగా జూదం, బహిరంగ మద్యపానం, అసాంఘిక కార్యకలాపాలు చోటుచేసుకునే ప్రాంతాలను డ్రోన్ల ద్వారా పసిగట్టి చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో చైన్ స్నాచింగ్స్, ఈవ్ టీజింగ్, రహదారి ప్రమాదాలు, దొంగతనాలు, రద్దీ ప్రాంతాలు, శివారు ప్రాంతాలు, తోటలు వంటి ప్రాంతాలను గుర్తించి ముందస్తు నిఘా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. విజిబుల్ పోలీసింగ్, వీఐపీ బందోబస్తు, ముఖ్య కూడళ్లలో ట్రాఫిక్ నియంత్రణ, సుదూర ప్రాంతాల్లో ఉండే వ్యక్తుల కదలికలపై డ్రోన్ల ద్వారా గమనించడం జరుగుతోందన్నారు. ఇటీవల వెలిగండ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో తప్పిపోయిన ఓ బాలుడిని డ్రోన్ కెమెరా సహాయంతో గుర్తించి, వారి తల్లిదండ్రులకు అప్పగించటం జరిగిందన్నారు. నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని జిల్లాలో శాంతి భద్రతలను మరింత మెరుగుపరచడమే లక్ష్యంగా ఉందని ఎస్పీ గారు స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, ఐటి కోర్ ఇన్స్పెక్టర్ సూర్యనారాయణ, మార్కాపురం సీఐ సుబ్బారావు, మార్కాపురం రూరల్ ఎస్సై అంకమ్మ రావు, కొత్తపల్లి గ్రామానికి చెందిన యం.వెంకటేశ్వర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

బూచేపల్లి వెంకాయమ్మకు జన్మదిన శుభాకాంక్షలు

విశాలాంధ్ర-దొనకొండ: జిల్లా పరిషత్ ఛైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ జన్మదినాన్ని పురస్కరించుకుని మండల కన్వీనర్ కాకర్ల క్రిష్టారెడ్డి ఆధ్వర్యంలో పలువురు నాయకులు, కార్యకర్తలు చీమకుర్తిలోని వారి స్వగృహానికి వెళ్లి పూలమాలలు, శాలువలతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. వెళ్ళిన వారిలో మండల కన్వీనర్ కాకర్ల క్రిష్టారెడ్డి, నాయకులు బత్తుల వెంకట సుబ్బయ్య, కాలూరి అజయ్ రమణ, గొంగటి పోలిరెడ్డి, పులిమి శివ, కిన్నెర ప్రసాద్, డి.చెంచిరెడ్డి, నాగేంద్రరెడ్డి, ముడమంచు చిన్న మునలయ్య తదితరులున్నారు.

ఇంటింటికి బాబు ష్యూరిటీ - మోసం గ్యారంటీ

విశాలాంధ్ర-దొనకొండ: మండలంలోని యర్రబాలెం, బాదాపురం గ్రామాల్లో వైసీపీ మండల కన్వీనర్ కాకర్ల క్రిష్టారెడ్డి ఆధ్వర్యంలో బాబు షూరిటీ - మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని సోమవారం రాత్రి చేపట్టారు. ఈ సందర్భంగా క్రిష్టారెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చటంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను తెలిపే క్యూఆర్ కోడ్‌ను ఇంటింటికి తిరిగి ప్రజలకు అందజేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ కాకర్ల క్రిష్టారెడ్డి, ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళి, నాయకులు బత్తుల వెంకటసుబ్బయ్య, కాలూరి అజయ్ రమణ, గుంటు పోలయ్య, వడ్లమూడి బుజ్జి, వల్లభ రామారావు, ఎంపీటీసీలు తాళ్లూరి లక్ష్మీ నగేష్, కసిబిసి నాగరాజు, సయ్యద్ ముజాయిద్, షేక్.రసూల్‌బాషా, రహమత్‌బేగ్, కిన్నెర ప్రసాద్, నూనె రవికుమార్, పులిమి గురవయ్య, గుడిపాటి నాసరయ్య తదితరులున్నారు.

ఎరువుల షాపులు తనిఖీ

విశాలాంధ్ర-టంగుటూరు : టంగుటూరులో మంగళవారం తహసీల్దార్ ఆంజనేయులు మండల వ్యవసాయ అధికారి యుగంధర రెడ్డి అలాగే పోలీస్ శాఖ వారు స్పెషల్ టీమ్‌గా ఏర్పడి టంగుటూరు గ్రామంలోని ఎరువుల షాపులను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ముఖ్యంగా ఎరువుల దుకాణాలలో ఉన్న యూరియా నిల్వలను పరిశీలించారు. పుస్తక నిల్వలను భౌతికంగా నిల్వ ఉన్న ఎరువుల బస్తాలను గోడౌన్ల వద్దకు వెళ్ళి పరిశీలించడం జరిగినది. ఎరువులను ఖచ్చితంగా ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే రైతులకు విక్రయించాలని ఎరువుల డీలర్లకు ఆదేశాలు జారీ చేశారు. ఉద్దేశపూర్వకంగా యూరియా ఎరువుకు కృత్రిమ కొరత సృష్టిస్తే ఎరువుల నియంత్రణ చట్టం 1985 కింద కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు

కాలుష్య నివారణకు మట్టి విగ్రహాలనే వాడండి

మాజీ ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్

విశాలాంధ్ర-టంగుటూరు : కాలుష్య నివారణకు మట్టి విగ్రహాలనే వాడాలని మాజీ ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం నిర్వహించే వినాయక చవితి పర్వదినాన్ని దృష్టిలో ఉంచుకొని మట్టి విగ్రహాలనే వాడి కాలుష్య నివారణకు తోడ్పాటు దించాలన్నారు. అనంతరం మండల ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఈ వినాయక చవితిని భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

మట్టి గణపతిని పూజిద్దాం

- సీఐ ఎం భీమా నాయక్

విశాలాంధ్ర-పామూరు : పండుగలలో ముఖ్యమైన వినాయక చవితి పండుగను భక్తి శ్రద్ధలతో మట్టితో తయారు చేసిన వినాయక ప్రతిమ ను పూజించి పర్యావరణాన్ని కాపాడుదామని పామూరు సీఐ ఎం భీమానాయక్ అన్నారు. మంగళవారం మట్టితో తయారు చేసిన బొజ్జ గణపయ్య ప్రతిమలను ఆయన చేతల మీదుగా పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ మట్టితో తయారుచేసిన ప్రతిమలు అయితే నీటిలో కరిగిపోతుందన్నారు. నీరు కలుషితం కాకుండా వాతావరణముకు ముప్పు లేకుండా ఉండే మట్టితో తయారు చేసిన వినాయక ప్రతిమలను పూజించాలని భక్తులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు సయ్యద్ అమీర్ బాబు, బిజెపి నియోజకవర్గ నాయకులు కొండిచెట్టి వెంకట రమణయ్య, సంగిశెట్టి పీరయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

28న ప్రతిజ్ఞా దినం పాటించండి

వామపక్ష పార్టీల పిలుపు

విశాలాంధ్ర-ఒంగోలు : ఈ నెల 28న జిల్లా వ్యాప్తంగా ప్రతిజ్ఞా దినం పాటించాలని వామపక్ష పార్టీలు మంగళవారం ఒక ప్రకటనలో కోరాయి. 2000 ఆగస్టు 28న హైదరాబాద్ బషీరాబాగ్‌లో విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా జరిగిన మహా ఉద్యమంలో పోలీసులు కాల్పుల్లో రామకృష్ణ, విష్ణువర్ధన్‌రెడ్డి, బాలస్వామి వంటి అమర వీరులు ప్రాణాలు అర్పించారన్నారు. వారి త్యాగం విద్యుత్ రంగ ప్రైవేటీకరణను కొంతకాలం ఆపగలిగింది. ఈ నెల 28న ప్రతిజ్ఞా దినంగా జిల్లాలోని ప్రతి మండల కేంద్రంలో సిపిఎం, సిపిఐ, సిపిఐ (ఎంఎల్) సిపిఐ(ఎం ఎల్)న్యూ డెమోక్రసీ పార్టీలు సంయుక్తంగా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆ పార్టీ కార్యదర్శులు ఎస్ కె మాబు, ఎం ఎల్ నారాయణ, డివిఎన్ స్వామి, సిహెచ్ సాగర్, నాయకులు కె లలిత కుమారి తెలిపారు. నాటి ఉద్యమ ప్రభావం 2దశాబ్దాల పాటు విద్యుత్ జోలికి వెళ్లలేని పాలకులు ప్రస్తుత కూటమి ప్రభుత్వం మరోసారి విద్యుత్ సంస్కరణలను అమలు చేసే తరుణంలో, రైతులు-వినియోగదారులు మరింత భారం భరించాల్సిన పరిస్థితి తలెత్తుతోందని వామపక్ష పార్టీలు హెచ్చరించాయి.

'బూచేపల్లి'కి జన్మదిన శుభాకాంక్షలు

విశాలాంధ్ర-పామూరు : ఒంగోలు జిల్లా పరిషత్ త్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మకి పామూరు ఎంపీపీ, వైసిపి నెల్లూరు జోనల్ మహిళా ప్రెసిడెంట్ గంగసాని లక్ష్మి, పామూరు మండల వైసిపి అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డిలు జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. అష్ట ఐశ్వ ర్యాలతో ఆరోగ్యకరముగా మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షిస్తూ వెంకాయమ్మకు జన్మదిన, వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు.

సచివాలయాల తనిఖీ

విధుల్లో నిర్లక్ష్యం చూపిన సిబ్బందికి షోకాజ్ నోటీసులు

విశాలాంధ్ర - కనిగిరి : కనిగిరి మండల ఎంపీడీవో ప్రభాకర్ శర్మ మండల పరిధిలోని పునుగోడు, బొమ్మిరెడ్డిపల్లి, తాళ్లూరు, గుడిపాడు సచివాలయాల్లో మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. సచివాలయ నిర్వహణపై సమీక్షతో పాటు, పెండింగ్‌లో ఉన్న స్వామిత్వ సర్వేలను త్వరితగతిన పూర్తిచేయాలని తగు సూచనలు అందించారు. ఈ తనిఖీల సందర్భంగా కార్యాలయాల్లో నడుస్తున్న రిజిస్టర్లు, సేవల నమోదు పద్ధతులు, ప్రజలకు అందిస్తున్న సేవల నాణ్యతపై సమగ్రంగా పరిశీలన చేశారు. కొంతమంది సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు గుర్తించడంతో వారికి షోకాజ్ నోటీసులు జారీ చేశారు.

ఉపాధ్యాయురాలుగా ఎంపికైన జ్యోతికి అభినందనలు

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని శంకరాపురం గ్రామానికి చెందిన నంబూరి జ్యోతి ఉపాధ్యాయురాలిగా ఎంపిక కావడంతో స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు ఆమెకు ఘన సన్మానం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయురాలు ఎన్.అరుణ కుమారి, ఉపాధ్యాయులు మాట్లాడుతూ చిన్నతనం నుండి స్వగ్రామంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకొని కృషి పట్టుదలతో లక్ష్యసాధన కోసం అహర్నిశలు శ్రమించి ఉపాధ్యాయురాలుగా ఎంపిక కావడం అభినందనీయమన్నారు. సమాజంలో ఉపాధ్యాయురాలు వృత్తి విలువైనదని ఆ వృత్తిని ఎంపిక చేసుకోవడం తోటి ఉపాధ్యాయులుగా గర్వ పడుతున్నామన్నారు. అనంతరం నంబూరి జ్యోతి, దాసరి ఏసుబాబు దంపతులను దుశ్శాలువాతో ఘనంగా సన్మానించారు. వి ప్రసాద్ రావు, ఎన్ ఇజ్రాయిల్, డి శ్రావణ్ కుమార్, వి చిరంజీవి శర్మ, వి శ్రీనివాసరావు, ఏ లీవి ప్రసాద్, పి. ప్రసన్నాంజనేయులు, జి పార్వతి, ఎన్ లీలా ఉమా, కె కోటేశ్వర కుమార్, డి గాలే బి పాల్గొన్నారు.

మట్టి వినాయకుడి విగ్రహాలు పంపిణీ

విశాలాంధ్ర - చెరుకుపల్లి : పర్యావరణ పరిరక్షణకు ప్రజలంతా మట్టి గణపతిని పూజించాలని తహసీల్దార్ సీహెచ్ పద్మావతి అన్నారు.మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో మండల తెలుగు దినపత్రికల సంఘం ఆధ్వర్యంలో మట్టి వినాయకుడి విగ్రహాల పంపిణీ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఏ పూజకైనా మొదటిగా పూజించే గణపతిని భాద్రపద శుద్ధ చవితినాడు పూజించి నట్లయితే ఈ సంవత్సరం మొత్తం ఇటువంటి విఘ్నాలు లేకుండా సాఫీగా జీవితం సాగుతుందని ప్రజలు నమ్ముతారన్నారు.అలాంటి పండగను పర్యావరణ పరిరక్షణ దృష్టిలో ఉంచుకొని ఈ కార్యక్రమాన్ని రూపొందించిన ప్రెస్ క్లబ్ సభ్యులకు ఆమె అభినందనలు తెలిపారు.ఎస్సై అనిల్ కుమార్ మాట్లాడుతూ మార్కెట్లో రసాయన రంగు లు,వివిధ రకాల హానికర వస్తువులతో తయారు చేసిన గణపతి విగ్రహాలు ప్రజలకు అందుబాటులో ఉంచారని,అవి నీటిలో కరగక రైతుల పంటలకు హాని చేస్తాయని అన్నారు.కనుక అందరూ మట్టి వినాయకుని పూజించాలన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో కేజీపి శ్రీనివాసన్,మండల విద్యాశాఖ అధికారి నవీన్ కుమార్,వ్యవసాయ శాఖ తరపున రామకృష్ణ,ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఓరుగంటి చంద్రశేఖర్ రెడ్డి,కార్యదర్శి తలాడి శేషగిరిరావు,ఉపాధ్యక్షులు వీరంకి రామకృష్ణ, సభ్యులు వంగర నాగరాజు,అశోక్ పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ ఆఫ్ పర్చూర్ సెంట్రల్ ఆధ్వర్యంలో...

విశాలాంధ్ర - పర్చూరు : రోటరీ క్లబ్ ఆఫ్ పర్చూర్ సెంట్రల్ ఆధ్వర్యంలో 650 మట్టి వినాయక ప్రతిమలు,వినాయక వ్రతకల్పములు ఉచితంగా పర్చూరు గంగ వద్ద పంపిణీ చేశా రు.క్లబ్ అధ్యక్షుడు తోకల కృష్ణమోహన్ మా ట్లాడుతూ విగ్రహాలను పర్యావరణ పరిరక్షణ కోసం, ఎటువంటి రసాయనిక పదార్థాలు లేకుండా తయారు చేసి పంపిణీ చేస్తున్నట్లు తెలి పారు. కార్యదర్శి కోమటి ఆంజనేయులు, నాగు బైరు శ్రీనివాసరావు,పాటోలు ఉద యభాస్కర్, పాటోలు వెంకటేశ్వర్లు,దొప్పలపూడి శేషు బాబు, పంబి సదానందరెడ్డి,కాసా అశోక్ పాల్గొన్నారు.

మట్టి వినాయక విగ్రహాలతో ప్రదర్శన

విశాలాంధ్ర - అద్దంకి : స్థానిక ప్రకాశం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినిలు సొంతంగా మట్టి వినాయక విగ్రహాలను తయారు చేశారు.తయారు చేసిన విగ్రహాలతో మంగళవారం పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు.

కాలుష్య రహిత సమాజం కోసం వినాయక చవితి పండుగ రోజున మట్టి వినాయక విగ్రహాలను వాడాలని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వీధి కుక్కల స్వైర విహారం

విశాలాంధ్ర - జె.పంగులూరు : మండలంలోని జాగర్లమూ డివారిపాలెం గ్రామంలో వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి.గ్రామస్తులు వాటిని చూసి భయంతో బెంబేలెత్తుతున్నారు. వృద్ధులు,చిన్నపిల్లలు కుక్కల బెడదతో బిక్కు బిక్కు మంటూ జీవిస్తున్నారు.రెండు రోజుల క్రితం గ్రామ టిడిపి నాయకుడు వీధిలో వెళుతుండగా వెంటబడిన వీధి కుక్కల గుంపును తప్పించుకొనుటకు ప్రయత్నించి పరిగెడుతూ పడిపోగా కాలికి గాయమయింది. గ్రామ పంచాయతీ అధికారులు కుక్కల బెడదను పట్టించు కోవడం లేదని ఇప్పటికైనా పంచాయతీ అధికారులు తగిన చర్యలు తీసుకుని కుక్కలను గ్రామం నుండి దూరంగా పంపించాలని వీధి కుక్కల బెడద నుండి తమను రక్షించాలని ప్రజలు కోరుతున్నారు.

ఇంటింటికీ మొక్కల పెంపకం చేపట్టాలి

విశాలాంధ్ర - సంతమాగులూరు : ఇంటింటికీ మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతలను చేపట్టాలని తహసీల్దార్ కె.రవిబాబు మండల ప్రజలకు సూచించారు. మంగ ళవారం చవిటిపాలెంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వ హించారు. తహశీల్దార్,ఏఎంసీ ఛైర్మన్ తేలప్రోలు రమేష్, ఎంపీడీవో జ్యోతిర్మయి,డిప్యూటీ ఎంపీడీవో శివరామకృష్ణప్రసాద్ హాజరయ్యారు.తొలుత గ్రామంలో పర్యటించి,స్థానిక నాయకులు,ప్రజలతో కలిసి వీధుల వెంట మొక్కలు నాటారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ చవిటిపాలెంలో దాతలు సహకారంతో ఆహ్లాదకరమైన పార్కు ఏర్పాటు చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

వినాయక విగ్రహాల ఏర్పాటుకు మార్గదర్శకాలు జారీ

విశాలాంధ్ర - యద్దనపూడి : వినాయక చవితి సంద ర్భంగా నవరాత్రి ఉత్సవాలకు గణనాథుడి విగ్రహాలు ఏర్పాటు చేసేందుకు యద్దనపూడి పోలీసు స్టేషన్ పరిధిలోని వారికి,సీఐ జివిఎల్ శ్రీనివాసరావు,ఎస్సై డి.రత్నకుమారి మార్గదర్శకాలు జారీ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలతో పాటు పోలీస్ శాఖ నిబంధనల మేరకు శాంతిభద్రతలు కాపాడేందుకు, అవాంఛ నీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు వీలుగా అంద రూ తప్పనిసరిగా పాటించాలని విలేకర్ల సమావేశంలో తెలి పారు.అందుకు సంబంధించిన వివరాలు జారీ చేశారు. అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని,వినాయక విగ్రహాల మండపాల వద్ద తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయా లన్నారు.అది విగ్రహం చుట్టూ ఉన్న ప్రాంతాన్ని నిరంతరం మానిటర్ చేసేలా ఉండాలన్నారు. వినాయక చతుర్థి ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకొని పోలీసు వారికి సహకరించాలన్నారు. సందేహాలు ఉంటే,యద్దనపూడి పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని ఎస్సై రత్నకుమారి విజ్ఞప్తి చేశారు.

బర్లీ పొగాకు సాగు చేయవద్దు

విశాలాంధ్ర - అద్దంకి : ఈ సంవత్సరం రైతులు తెల్ల బర్లి నల్లబెల్లి పొగాకు సాగు చేయవద్దని మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ సూచించారు.మండలంలోని వెంకటా పురం,విప్పర్లవారిపాలెం గ్రామాల్లో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ పొగాకు సాగు ప్రభుత్వం ఈ పంట కాలానికి నిషేధించింది అని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు మౌనిక లక్ష్మీ,సర్పంచ్‌లు అంజిరెడ్డి,బోనిగల శాంతమ్మ, వ్యవసాయ విస్తరణ అధికారి కోటేశ్వరరావులు పాల్గొన్నారు.

మట్టి వినాయకుని పూజిద్దాం-ప్రకృతిని కాపాడుదాం

విశాలాంధ్ర - చీరాల టౌన్ : మట్టి వినాయకుడిని పూజిద్దాం ప్రకృతిని కాపాడుదామని వాకర్స్ అసోసియేషన్ సభ్యులు అన్నారు.మంగళవారం చీరాల ఎన్.ఆర్.పి.ఎం హైస్కూల్ వాకర్స్ అసో సియేషన్ ఆధ్వర్యంలో సభ్యుల సహకారంతో వినాయకచవితి సందర్భంగా మట్టి వినా యకుని పూజిద్దాం,పర్యావరణాన్ని కాపాడు దాం అనే సంకల్పంతో,గరల్స్ హైస్కూల్ సెంటర్,మహాలక్ష్మి అమ్మ వారి చెట్టు వద్ద రూ.28,000ల విలువగల 1500 మట్టి వినాయకుని విగ్రహాలను,1500 వినాయ కుని వ్రత కల్పం పుస్తకాలను పుర ప్రజలకు, కేజీఎం బాలికల పాఠశాలలోని ఉపాధ్యాయు లకు,బాలికలకు ఉచితంగా పంపిణీ చేశారు. ప్రజలు వేలాదిగా మట్టి వినాయకుని కోసం సంతోషంగా పాల్గొని మట్టి వినాయకుని స్వీకరించారు.అనంతరం శ్రీకృష్ణ గోశాల వారికి గోవుల పోషణ నిమిత్తం రూ. 1500లు అందజేశారు.కార్యక్రమంలో పోలుదాసు రామకృష్ణ, చారగుళ్ళ గురు ప్రసాద్,గ్రంధి నారాయణమూర్తి,గెల్లి అమర్ చంద్,మాదల చిన సుబ్బారావు,కూనిశెట్టి శ్రీనివాసరావు, సత్యనారాయణ, డి.వి. సురేష్,గుద్దంటి సురేష్, వీరాంజనేయులు, కృష్ణమోహన్,వాకింగ్ సభ్యులు పాల్గొన్నారు.

పంటలపై అవగాహనతో సాగు చేయాలి

ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ మురళిధర్ నాయక్

విశాలాంధ్ర - పర్చూరు : రైతులు పంటలపై అవగాహనతో సాగు చేయాలని ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ మురళిధర్ నాయక్ రైతులకు అవగాహన కల్పించారు. మండ లంలోని చెన్నుభొట్లవారిపాలెం గ్రామంలో రైతు సేవ కేంద్రం నందు మంగళవారం పొలం పిలుస్తోంది నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితిలో రైతులు భూ సారాన్ని బట్టి ఏ రకమైన పంటలు వేయాలి,వాటిలో రకాలను విసిదీకరించారు. మండల వ్యవసాయ అధికారి కె.భాస్కరరావు మాట్లాడుతూ ఎరువులు కొరత లేదని,అన్ని రకాల ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రతి రైతు వద్దనున్న పొగాకును మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేస్తార ని, రైతులు అధైర్య పడవద్దు అని తెలిపారు. ఈ సంవత్సరం నల్లబర్లీ పొగాకు, తెల్లబర్లీ పొగాకు పండించకూడదని,ఎవరైనా పండించిన ఆ పంటను దున్నించడం జరు గుతుందని,అలాగే వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకోబడుతుందని తెలియజేశారు. కార్యక్రమంలో హరిక,వీఏఏ ఝాన్సీ,మానం సాంబశివరావు,రైతులు పాల్గొన్నారు.

జనకవరంలో పొలం పిలుస్తోంది

విశాలాంధ్ర - జె.పంగులూరు : మండలంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మంగళవారం కొండమూరు,జనకవరం గ్రామాల్లో సమావేశాలు నిర్వహించారు.ఈ సమావేశంలో వ్యవసాయ సహాయ సంచాలకులు కే.సుదర్శనరాజు పాల్గొని పొలం పిలుస్తోంది గురించి వివరించారు.వ్యవసాయ అధికారి డి.సుబ్బారెడ్డి మాట్లాడుతు పొలం కౌలుకు తీసుకున్న ప్రతి రైతు తప్పనిసరిగా సంబంధిత పత్రాలతో వీఆర్వోలను కలిసి కౌలు కార్డులు తీసుకోవాల్సిందిగా సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం 2025-26 సంవత్సరానికి నల్ల,తెల్లబర్లీ పొగాకు పంట నిషేధించడం జరిగిందని, కావున పొగాకు నారుమడులు సాగు చేయడం గాని పంట సాగు చేయడం మానుకోవాలని తెలిపారు.ఈ సమావేశాలలో నాయకులు బాచిన హరిబాబు కటా అంజయ్య వ్యవసాయ సహాయకులు జె.మస్తాన్,మస్తానయ్య రెండు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

సజ్జలను కలిసిన పూట్ల



విశాలాంధ్ర - సంతమాగులూరు : వైసీపీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ సజ్జల రామ కృష్ణారెడ్డిని సంతమాగులూరు మండల కన్వీనర్ పూట్ల నాగేశ్వరరావు మంగళ వారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా పార్టీ బలోపే తానికి చేపడుతున్న కార్యక్రమాలపై సజ్జలకు వివరించినట్లు తెలిపారు. బాబు షూరిటీ మోసం గ్యారెంటీతో ప్రజలను చైతన్య పరుస్తున్నట్లు వివరించా రు.అలాగే ప్రజలకు అండగా ఉంటూ వారి సమస్యలపై పోరాడాలని పిలుపుని చ్చారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ విజయానికి కృషి చేయాలని చెప్పినట్లు పేర్కొన్నారు.

మట్టి గణపతి ప్రతిమలను పూజించండి

విశాలాంధ్ర - చీరాల : మట్టిగణపతి ప్రతిమలను పూజించండి పర్యావరణాన్ని కాపాడండి అని జనసేన ఉమ్మడి ప్రకాశం జిల్లా కార్యదర్శి గూడూరు శివరామ ప్రసాద్ అన్నారు.వినాయక చవితి సందర్భంగా పట్టణంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాలు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర సెంట్రల్ జోన్ కమిటీ సభ్యు లు తోట రాజ్ కుమార్,యువ నాయకులు అశోక్ కుమార్ పాలవలస శ్రీనివాస్,కడలి లక్ష్మణ్, రాధా రంగా మిత్రమండలి బాపట్ల జిల్లా అధ్యక్షుడు గోకుల్ కిరణ్ బాబు, నాగేశ్వరరావు, ఏరియా హా స్పటల్ అభివృద్ధి కమిటీ సభ్యురాలు లక్కాకుల లక్ష్మి,జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

పంచాయతీ పురోగతి సూచిక 2.0పై శిక్షణ

విశాలాంధ్ర - అద్దంకి : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీడీవో సింగయ్య మండల స్థాయి అధికారులు పంచాయతీ కార్యదర్శులకు ప్రజాప్రతినిధులకు పంచాయితీ పురోగతి సూచిక 2.0పై రెండవ విడత శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.పంచాయతీలలో రోడ్లు డ్రైనేజీలు వీధి దీపాలు నీటి వనరులు సంబంధించి చేపట్టవలసిన కార్యక్రమాలపై శిక్షణ ఇచ్చారు.పంచాయతీలలో అభివృద్ధి పనుల ఆధారంగా పంచాయతీలకు గ్రేడింగ్ ఇవ్వబడుతుందన్నారు.

వంద రోజులు పని దినాలు కల్పించాలి

విశాలాంధ్ర - చెరుకుపల్లి : ఉపాధి హామీ పథకం శ్రామికుల హక్కులు,రాజీలేని అంశాలు,ఎంపిక చేయబడిన పనులు,సామాజిక తనిఖీ గురించి కనగాల గ్రామంలో గ్రామ సభ,అవగాహన ర్యాలీని నిర్వ హించారు.ఈ సందర్భంగా ఎస్ఆర్పీలు ఏ.విజయభాస్కర్,వి.కనకారావు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకాన్ని ప్రజల్లోకి మరింత లోతుగా తీసుకువెళ్లి వారికి వంద రోజులు పని కల్పించాలని,వారి జీవనోపాధిని మెరుగుపరుచు కోవాలని వారికి ప్రభుత్వం అందిస్తున్న మద్దతును,పెరిగిన వేతనాలను వివ రించారు. గ్రామంలో శ్రామికులతో కలిసి ర్యాలీ నిర్వహించారు.రాష్ట్ర నాయకుల ఆదేశాల మేరకు సాట్ డైరెక్టర్ శ్రీకాంత్ పర్యవేక్షణలో సామాజిక తనిఖీ బృందం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ షేక్ రజియా,కూటమి నాయకులు ఉయ్యూరు శివకృష్ణ,పంచాయతీ కార్యదర్శి సురేష్,ఫీల్డ్ అసిస్టెంట్ ఉయ్యూరు హరి కిరణ్, డిఆర్పిలు,ఉపాధి కార్మికులు పాల్గొన్నారు.

మట్టి వినాయకులను పూజించండి

విశాలాంధ్ర - చీరాల : మట్టి వినాయకులను పూజించండి, పర్యావరణాన్ని కాపాడండి అనే నినాదంతో చీరాలలోని కోట్లబజారుకు చెందిన ఓగేటి శ్రీనివాస శాస్త్రి ఆధ్వర్యంలో సిద్ధునాథ్,విశ్వనాథ్,యశ్వంత్‌ల సౌజన్యంతో మంగళవారం ఉచితంగా వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు.కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన చీరాల ఆర్డీవో చంద్రశేఖరనాయుడు చేతుల మీదుగా వెయ్యి మట్టి వినాయక ప్రతిమలను వ్రత కల్ప పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2015 నుంచి కాలుష్యాన్ని నియంత్రణలో భాగంగా పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఏడాది మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేస్తున్న యువత అభినందనీయులని,ప్రతి ఒక్కరూ వీరిని స్ఫూర్తి గా తీసుకొని మట్టి విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని పరిరక్షించేందుకు సహరించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ గోపీకృష్ణ,డిఐ మునలయ్య,సిఐ సుబ్బారావు పాల్గొన్నారు.

జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు

విశాలాంధ్ర - బాపట్ల : వినాయక చవితి పండుగ సందర్భంగా జిల్లా ప్రజలకు సమాచార పౌర సంబంధాలశాఖ మంత్రి,జిల్లా ఇన్ ఛార్జి మంత్రి కొలుసు పార్థసారథి,రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్,రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్,బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్,జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి మంగళవారం ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలియజేశారు.వినాయక చవితి పండుగను ప్రజలందరూ సుఖ సంతోషాలతో జరుపుకోవాలన్నారు.విఘ్నేశ్వరుని ఆశీస్సు లు ప్రజలందరి మీద ఉండాలని కోరారు.

మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : సాయితేజ కన్స్ట్రక్షన్స్,సాయితేజ జ్యువెలర్స్ అధినేత గంటా నవీన్ ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమను గడియార స్తంభం వద్ద పంపిణీ చేశారు.పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయకుడిని పూజి ద్దాం పర్యావరణాన్ని కాపాడాలని మట్టి వినాయక ప్రతిమలను ఉచితంగా భక్తులకు పంపిణీ చేశారు.

అఖండ ఫౌండేషన్ ఆధ్వర్యంలో :

అఖండ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మట్టి వినాయక ప్రతిమల పంపిణీ కార్యక్రమాన్ని

మంగళవారం పట్టణంలో క్షీర భావనారాయణ స్వామి ఆలయం దగ్గర అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు విస్సకోట సురేష్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కారుమూరి ఆంజనేష్,గొట్టిపాటి శ్రీకృష్ణ,వేజర్ల సతీష్, దండుప్రోలు కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

పంట సాగు నమోదు చేయించుకోవాలి

విశాలాంధ్ర - యద్దనపూడి : ఖరీఫ్‌లో పంటలు సాగు చేసిన రైతులందరూ ఈ పంటలో తాము సాగు చేసిన పంటలను నమోదు చేయించు కోవాలని పర్చూరు సహాయ వ్యవసా య సంచాలకులు జి.ప్రవీణ అన్నారు. మండలంలోని గన్నవరం,పూనూరు గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించా రు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట నమోదు చేయించుకోవడంతో ప్రకృతి వైపరీ త్యాల వలన పంటలు నష్టపోయిన సందర్భా ల్లో,పంట ఉత్పత్తులు అమ్ముకోవడానికి ఉపయోగ పడుతుందని,భూమి లేని కౌలు రైతులు సిసిఆర్‌సి కార్డులు తీసుకొని, ఈ పంటలో నమోదు చేసుకుంటే అన్నదాత సుఖీభవ,పీఎం కిసాన్ పథకానికి అర్హులవుతారన్నారు.వ్యవసాయాధికారి కుమారి మాట్లాడుతూ ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన గడువు ఆగస్టు 31 వరకు పెంచారని,కావున వరి,మిరప,కంది,మినుము పంటలు సాగు చేస్తూ బ్యాంకు ద్వారా పంట రుణం తీసుకోకుండా ఉన్న రైతులు మీ సేవా కేంద్రాలలో ప్రీమియం చెల్లించి పంటల భీమా పథకంలో చేరవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో వీఏఏ సుదర్శన,విజయలక్ష్మీ, శ్రీనివాసులు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నల్లపనేని రంగయ్య,ఎంపీటీసీ సభ్యులు సతీష్, బోయపాటి సాంబయ్య,ఈరపునేని వాసు,వంకాయలు పాటి సుబ్బారావు,గుమ్మడి సుధీర్,రైతులు పాల్గొన్నారు.

చెరువులో పడి వ్యక్తి మృతి

విశాలాంధ్ర-కొల్లూరు : ప్రమాదవశాత్తు చెరువులో పడి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన కొల్లూరు శివారు బోస్‌నగర్‌లో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. కూలి పనులు చేసుకొని తల్లితో కలసి జీవించే సభావత్తు గోపినాయక్ (34) సోమవారం రాత్రి తన నివాసానికి సమీపంలోని తన పెద్దమ్మ ఇంటికి వెళ్లాడు. తిరిగి తన ఇంటికి వచ్చే క్రమంలో గ్రామంను ఆనుకొని ఉన్న చెరువులో ప్రమాదవ శాత్తు పడిపోయాడు. చీకటి సమయంలో చెరువులో వ్యక్తి కొట్టుమిట్టాడటాన్ని గమనించిన ఓ మహిళ స్థానికులను అప్రమత్తం చేసింది. అప్పటికే గోపి నాయక్ నీటిలో మునిగిపోవడంతో అతనిని రక్షించేందుకు స్థానికులు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. సమాచారం అందుకున్న పోలీసులు గజ ఈతగాళ్ల సాయంతో సోమవారం అర్ధరాత్రి వెలికితీశారు. మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ జానకి అమరవర్ధన్ తెలిపారు.

వినాయక మండపాల నిర్వహకులకు కౌన్సెలింగ్

విశాలాంధ్ర - వేటపాలెం : వినాయక చవితి పండుగను శాంతియుతంగా,భద్రత ప్రమా ణాలతో నిర్వహించేందుకు వేటపాలెం ఎస్సై జనార్ధన్ మండలంలోని వినాయక మండ పాల నిర్వాహకులకు వేటపాలెం పోలీస్ స్టేషన్లో మంగళవారం ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ పండుగ సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు ప్రతీ ఒక్కరూ పోలీసు విభాగానికి సహకరించాలని సూచించారు.ఏవైనా సమస్యలు తలెత్తిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, వినాయక చవితి పండుగను శాంతియుతంగా, విజయవంతంగా నిర్వహి స్తామని ఎస్సై జనార్ధన్ స్పష్టం చేశారు.

నడింపల్లిలో పొలం పిలుస్తోంది

విశాలాంధ్ర - చెరుకుపల్లి : మండలంలోని నడింపల్లి గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ ఫరూక్ మాట్లాడుతూ ప్రస్తుతం వరి 30బి40 రోజుల మధ్య ఉన్న పొలాలలో ఆకుచుట్టు పురుగు గమనించడం జరిగింది అన్నారు.ఈ పురుగు ఆకు ముడతలో లోపల ఉండి పత్ర హరితాన్ని గోకి తిని వేయడం వలన ఆకులు తెల్లబడతాయన్నారు.ఈ కార్యక్ర మంలో వ్యవసాయ విస్తరణ అధికారి కే ప్రియాంక,మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ గోగినేని వసుధ,గ్రామ వ్యవసాయ సహాయకులు ఎం.వి ప్రసాద్,డి.అమూల్య,రైతులు పాల్గొన్నారు.

ఏల్చూరులో కంటైనర్ లారీ బోల్తా

విశాలాంధ్ర - సంతమాగులూరు : ఓ కంటైనర్ లారీ అదుపుతప్పి నడిరోడ్డుపై అడ్డంగా బోల్తా పడిన సంఘటన సంతమాగులూరు మండ లం ఏల్చూరు శివారులోని నామ్ హైవేపై మంగ ళవారం ఉదయం చోటుచేసుకుంది. స్థానికుల వివరాలు ప్రకారం హైదరాబాద్ నుంచి చెన్నై వెళ్తున్న కంటైనర్ లారీ ఏల్చూరు శివారులోకి చేరుకున్న సమయంలో ప్రమాదవశాత్తూ రోడ్డుకు అడ్డంగా పడిపోయింది.ఈ ప్రమాదంలో డ్రైవర్,క్లీనర్లు స్వల్పంగా గాయపడ్డారు.అటుగా ప్రయాణిస్తున్న వాహనదారులు ఘటనాస్థలికి వెళ్లి లారీ క్యాబిన్‌లో ఉన్న వారిని బయటకు తీశారు. ఈలోగా నామ్ హైవే అంబులెన్స్ అక్కడికి చేరు కుని,క్షతగాత్రులకు ప్రథమ చికిత్స అందించారు. నామ్ హైవే టోల్ ప్లాజా సిబ్బంది సహాయక చర్యలు చేపట్టి ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు.

సీపీఐ సానుభూతిపరుడు జంపాల సుబ్బయ్యకు ఘన నివాళి

విశాలాంధ్ర-త్రిపురాంతకం : సీపీఐ సానుభూతి పరుడు జంపాల సుబ్బయ్యకు సీపీఐ నాయకులు ఘన నివాళి అర్పించారు. త్రిపురాంతకం మండలం గాంధీ నగర గ్రామానికి చెందిన సీపీఐ సానుభూతి పరుడు జంపాల సుబ్బయ్య 75 సోమవారం మృతి చెందాడు. మంగళవారం సీపీఐ నాయకులు అయన భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ముందుగా అయన కుటుంబ సభ్యులకు పార్టీ ప్రగాఢ సానుభూతి తెలిపారు. శ్రీనివాస్ మాట్లాడుతూ అయనకు సీపీఐ పార్టీపై వున్నా ప్రేమ మరువలేనిది అన్నారు. అనేక కమ్యూనిస్ట్ కార్యక్రమలో చురుకుగా పాల్గొనేవారని వివరించారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డి శ్రీనివాస్,నియోజకవర్గ కార్యదర్శి బాణాల రామయ్య, సీపీఐ నాయకులు బంగారయ్య, గాంధీ,రామయ్య, సరోజనమ్మ, మరికొందరు నాయకులు పాల్గొన్నారు.

చెరువులోకి దూసుకెళ్లిన కారు

విశాలాంధ్ర - కంభం: ప్రమాదవశాత్తు కారు చెరువు లోకి ఫల్టీలు కుడుతూ దూసు కెళ్లి సంఘటన సోమవారం చోటుసేసుకుంది. సమా చారం మేరకు హైదరాబాద్ కు సంబంధించిన కొందరు వ్యక్తులు కంభంలోని ఫంక్షన్ కు వచ్చి చెరువు చూ సేందుకు వచ్చి కారును కట్ట అంచున ఉంచి ఫోటోలు తీసుకుంటున్న సందర్భంలో ఆకస్మత్తుగా కారు ఒక్క సారిగా చెరువులోకి దూసుకెళ్లి నట్లు సమా చారం. పైనుంచి చెరువులో పడిపోయింది. కారులో ఉన్న యువకుడు దుంకటంతో ప్రాణా పాయం తప్పింది.

ఎరువుల దుకాణాలు తనిఖీ

విశాలాంధ్ర - గిద్దలూరు : ఎరువులను రైతులకు అమ్మకాలు చేయకపోయినా వారికి ఇబ్బంది కలిగించిన సహించేది లేదని గిద్దలూరు తహసీల్దార్ ఆంజనేయ రెడ్డి వ్యవసాయ అధికారి విజయభాస్కర్ రెడ్డి హెచ్చరించారు. మంగళవారం గిద్దలూరు లోని ఎరువుల దుకాణాలను ఎన్ఫోర్స్మెంట్ టీం అధికారులు ఎరువుల దుకాణం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆంజనేయ రెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ యూరియ అవసరమైన రైతులకు మాత్రమే ఇవ్వాలని పొలాన్ని మరియు వేసిన పంటను బట్టి యూరియ అమ్మవలెనని తెలిపారు. శ్రీ మణికంఠ రైతు డిపో శ్రీకృష్ణ ట్రేడర్స్ చితిరాల నాగేశ్వరరావు దుకాణాలను తనిఖీ చేసి స్టాక్ రిజిస్టర్ బిల్ బుక్స్ గోడౌన్లను తనిఖీ చేశారు. వ్యవసాయ రెవెన్యూ శాఖ అధికారులు పాల్గొన్నారు.

సెయింట్ మార్క్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ వినాయక చతుర్థి ఉత్సవాలు

విశాలాంధ్ర-పామూరు రూరల్ : స్థానిక సెయింట్ మార్క్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ముందస్తు వినాయక చతుర్థి ఉత్సవాలను మంగళవారం ఉత్సాహంగా పిలుపు కున్నారు. విద్యార్థులు మట్టి, గోధుమపిండి, మైదాపిండి మొదలైన వాటితో బుజ్జి బొజ్జ గణపతి ప్రతిమలు చేసి ప్రదర్శించారు. ప్రజలకు సెయింట్ మార్క్స్ స్కూల్ తరపున వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు.

బాల్య వివాహం చట్టరీత్యా నేరం

విశాలాంధ్ర-పీసీపల్లి : మహిళా సమానత్వ దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ బంగారు బాల్యం కనిగిరి డివిజన్ కమిటి గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పిసిపల్లి మండల పరిధిలోని గుదేవారిపాలెం గ్రామంలోని షెడ్యూల్ ట్రైబ్స్ కు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విఆర్ఓ ఎస్కె ఇక్బాల్ మాట్లాడుతూ 18 ఏళ్లు నిండని బాలిక 21 ఏళ్లు నిండని యువకుడుకు పెళ్లి చేసినట్లయితే అది బాల్య వివాహం కిందకు వస్తుందని ఇలాంటి బాల్య వివాహాలు జీవో ఎంఎస్ 2012చట్టాన్ని అతిక్రమించి బాల్య వివాహాలు చేసుకుంటే బాధ్యులైనవారు రెండు ఏళ్ళు జైలు శిక్ష లేదా లక్ష రూపాయలు జరిమానా విధించే అవకాశం ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో బాల్యవివాహాల ఫలితంగా చిన్న వయసులోనే గర్భధారణ జరుగుతోందని ఇది అమ్మాయిల ఆరోగ్యానికి పిల్లల ఆరోగ్యానికి తీవ్ర నష్టం కలిగిస్తుంది. రక్తహీనత అకాల ప్రసవాలు శిశు మరణాలు తల్లి మరణాలు ఎక్కువవుతున్నాయని తెలిపారు. విద్యా అవకాశాలు కోల్పోవడం వల్ల బాలికల భవిష్యత్తు అంధకారంలోకి నెట్టబడుతోందని అన్నారు.సుస్థిరాభివృద్ధి లక్ష్యాలైన 17 లక్ష్యాలలో లక్ష్యం 5 లింగసమానత్వం ప్రత్యేకంగా మహిళా సమాధాత్వాన్ని ప్రోత్సహిస్తుందని అన్నారు. ఇందులో బాల్య వివాహం నిర్మూలన అనేది ప్రధాన అంశమని అన్నారు.బాల్య విహావాలు నిషేధంకు అందరు కట్టుబడి ఉండాలని అవగాహన కలిగించారు.కార్యక్రమంలో సచివాలయం మహిళా పోలీస్ సల్మా ఎఎన్ఎం శ్రావణి పారా లీగల్ వాలంటీర్లు బంగారు బాల్యం సభ్యులు గుడ్ హెల్ప్ రమేష్ బాబు,ధనరాజ్ శివ అంగన్వాడీ టీచర్ భాగ్యలక్ష్మి న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

మార్కాపురానికి ప్రత్యేక గుర్తింపు ఇవ్వాలి

కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ షేక్ మహబూబ్ వలి

విశాలాంధ్ర - తర్లుపాడు : గత కొన్ని రోజులుగా మార్కాపురం జిల్లాగా ఏర్పడ బోతుందని,సోషల్ మీడియా మాధ్యమాలలో వార్తలు హల్ చల్ చేస్తున్నాయని కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ షేక్ మహబూబ్ వలి అన్నారు. మార్కాపురం జిల్లాగా ఏర్పడడం పశ్చిమ ప్రాంత ప్రజల చిరకాల కోరికని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నంద్యాల జిల్లాలోని శ్రీశైలం మండలాన్ని మార్కాపురం జిల్లాలో విలీనం చేసి మార్కాపురానికి ప్రత్యేక గుర్తింపుని ఇవ్వాలని కోరారు.

గత ప్రభుత్వం పశ్చిమ ప్రకాశం ప్రాంతానికి అన్యాయం చేసినదని, కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుని త్వరలో మార్కాపురం జిల్లాని ఏర్పాటు చేయాలని కోరారు.నంద్యాల జిల్లాలోని శ్రీశైలం మండలాన్ని మార్కాపురం జిల్లాల్లో విలీనం చేస్తే, మార్కాపురం జిల్లా ప్రాంతం టూరిజం పరంగా అభివృద్ధి చెందుతుందని,రాష్ట్రంలో శ్రీశైలం దేవస్థానం ఈ జిల్లాలో ఉండటం వలన ఒక ప్రత్యేక గుర్తింపు జిల్లాగా ఉంటుందని అన్నారు. శ్రీశైలం నుండి నంద్యాల పట్టణానికి వెళ్లా లంటే సుమారు 158 కిలోమీటర్లకు పైగా ఉంటుందని, ప్రభుత్వం ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని శ్రీశైలం మార్కాపురం జిల్లాలో విలీనం చేయాలని కోరారు.

కర్నూలు -గుంటూరు జాతీయ రహదారిపై ధర్నా

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : దోర్నాల మండలం,చిన్నగుడిపాడు గ్రామంలో ప్రజలు కర్నూలు -గుంటూరు జాతీయ రహదారి పై మంగళవారం ఉదయం చిన్న గుడిపాడు గ్రామ ప్రజలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ రహదారిపై దాదాపు గంటపాటు ధర్నా నిర్వహించారు. జాతీయ రహదారిపై నిర్మాణం చేపడుతున్న గుత్తే దారులు సేఫ్టీ ఏ మాత్రం పాటించకుండా, కూడలి వద్ద ఎటువంటి సిగ్నల్స్ పెట్టకుండా నిర్మాణాలు చేపడుతున్నట్లు చిన్న గుడిపాడు గ్రామ ప్రజలు హైవే యాజమాన్యం పట్ల మండిపడుతున్నారు. స్థానికులు ట్రాక్టర్స్ అడ్డుగా పెట్టి ట్రాఫిక్ నిలిపివేసి ధర్నా చేప ట్టారు. సమాచారం అందుకున్న ఎస్ఐ వి మహేష్ సంఘటన స్థలానికి చేరుకొని, ప్రజలతో మాట్లాడి, ఈ విధంగా గదా చేయడం మంచిది కాదని, తెలియజేశారు. ఏదైనా ఉంటే సమాచారం అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

ఘనంగా జెడ్పీ చైర్మన్ వెంకాయమ్మ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-తాళ్లూరు : సేవా కార్యక్రమాలు నిర్వహించడంలో బూచేపల్లి కుటుంబ సభ్యులు ముందుంటారని ప్రతి ఒక్కరూ ఆ కుటుంబాన్ని ఆదర్శంగా తీసుకోని ముందుకు వెళ్లాలని రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పోశం మధు సూధన్ రెడ్డి అన్నారు. మంగళవారం జెడ్పీ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ పుట్టినరోజు సందర్భంగా తేజ వయో వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కేక్ కట్ చేసి, స్వీట్లు పంచారు. కార్యక్రమంలో తాళ్లూరు,దర్శి వైసిపి మండల పార్టీ అధ్యక్షులు టి. వి సుబ్బా రెడ్డి, వెన్నపూస వెంకటరెడ్డి,మాజీ ఎంపీపీ గోళ్లపాటి మోషే, ఉపాధ్యక్షులు పులి ప్రసాద్ రెడ్డి,ఆలోకం హరిబాబు,మండల కార్యదర్శి భీమిని సుబ్బారావు, మండల రైతు విభాగం, మైనారిటీ సెల్ అధ్యక్షులు గువ్వల శ్రీనివాస రెడ్డి, లతీఫ్ (బచ్చా), మండల నాయకులు సంగు కొండా రెడ్డి, నారాయణ రెడ్డి, యాసం గోపికృష్ణ కార్యకర్తలు పాల్గొన్నారు.

లోటస్ పబ్లిక్ స్కూల్లో మట్టి గణపతి విగ్రహాలు తయారీ

విశాలాంధ్ర - చెరుకుపల్లి : విద్యార్థులకు చిన్ననాటి నుండే పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించేందుకు వారిచేతే మట్టి విగ్రహాల తయారీలో శిక్షణ ఇప్పించడం జరుగుతుందని లోటస్ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ కొమ్మూరు వెంకటేష్ అన్నారు.మంగళవారం పాఠశాల ఆవరణలో విద్యార్థులతో మట్టి గణపతి విగ్రహాల తయారీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ రసాయనాలు, రంగులతో చేసే విగ్రహాల వల్ల భవిష్యత్తుతరాలకు ఎంతో హాని జరుగుతుంది కనుక మట్టి విగ్రహాల ఆవశ్యకతను విద్యార్థులకు వివరిస్తూ పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మర్రివాడ పావని,పాఠశాల ఉఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు మట్టి విగ్రహాలను పూజిద్దాం

విశాలాంధ్ర - మార్టూరు : పర్యావరణ పర్యావరణాన్ని పరిరక్షించేందుకు మట్టి విగ్రహాలను పూజించాలని రాయల్ విద్యాసంస్థల అధినేత పేరం రవీంద్రబాబు అన్నారు.వినాయక చతుర్థి పండుగ సందర్భంగా ముందస్తుగా మార్టూరు రాయల్ హైస్కూల్లో మట్టి వినాయక ప్రతిమలను ప్రతి విద్యార్థులకు పంపిణీ చేశారు.యాజమాన్యం వారు విద్యార్థినీ విద్యార్థిలచే రూపొందించిన వినాయకుని ఆకృతి విశేషంగా ఆకర్షించింది.ఈ కార్యక్ర మంలో పేరం స్వప్న, ఇంచార్జి మధుబాబు,ప్రధానోపాధ్యాయులు బాలసు బ్రహ్మణ్యం,రాయల్ పయనీర్స్ ప్రిన్సిపాల్ కె.సుజాత,కె.భానుప్రకాష్, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాలు తనిఖీ

విశాలాంధ్ర - పర్చూరు : మండలంలోని ఎరువుల దుకాణాలను మంగళవారం వ్యవసాయ అధికారులు తనిఖీ చేశారు. పర్చూరు సబ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు ప్రవీణ,మండల వ్యవసాయ అధికారి భాస్కర్‌రావు ఎరువుల షాపులలో ఉన్నటువంటి ఎరువుల స్టాకు రిజిస్టర్‌లను పరిశీలించి డీలర్లకు తగిన సూచనలు చేశారు.ఖరీఫ్ సీజన్‌లో పంటల సాగు మొదలవుతున్న దృష్ట్యా ప్రభుత్వం రైతులకు అవసరమైనటువంటి అన్ని రకముల ఎరువులు మండలంలో అందుబాటులో ఉన్నాయని,రైతులు ఎటువంటి వదంతులు నమ్మవద్దని మండలంలోని రైతులకు కావలసిన ఎరువులు తగినంతగా నిల్వలు ఉన్నాయని వ్యవసాయ అధికారులు తెలిపారు.

కౌలుదారు కార్డులు తీసుకోవాలి

విశాలాంధ్ర - చీరాల రూరల్ : ప్రతి ఒక్క కౌలు రైతు కౌలుదారు కార్డులు తీసుకోవాలని చీరాల మండల వ్యవసాయ అధికారి పి.నిర్మలా దేవి అన్నారు.మండలంలోని బోయినవారిపాలెం,తోటవారిపాలెం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్క కౌలు రైతు కౌలుదారు కార్డులు తీసుకోవడం వలన ఈ క్రాప్ చేసుకోవడానికి వీలవుతుందన్నారు.ఇందువలన పంట నష్ట పరిహారం,పంటల భీమా,వ్యవసాయ యాంత్రీకరణ తదితర పథకాలు వర్తిస్తాయని తెలిపారు.ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో విఏఏలు జ్యోతి,నీలిమ,ఏపిసీఎన్ ఎఫ్ సిబ్బంది పావని,జ్యోతి,పద్మజ,రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఉచితంగా బ్యాగులు పంపిణీ

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : పురపాలక సంఘ కార్యాలయంలో ప్లాస్టిక్ నిషేధంలో భాగంగా సహృదయ ఫౌండేషన్ వారు ప్రజలకు ఉచితంగా బ్యాగులు తయారు చేసి కమీషనర్ జి.రఘునాథ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరింపజేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వల్ల అనేక నష్టాలు,దుష్పరిణామాలు వాటిల్లుతున్నాయని వాటిని మనమే ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఇంజనీర్ ఎస్ఎస్అర్ కృష్ణా రెడ్డి,శానిటరీ ఇనిస్పెక్టర్ సీహెచ్ కరుణా,బి.బాబు నాగేంద్ర,రిటైర్డ్ మున్సిపల్ కమిషనర్ రామశర్మ, మోహన్, వల్లి, కృష్ణప్రియ,కాళిదాసు,మామిడి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అంకుర గణపతి విగ్రహాల పంపిణీ

విశాలాంధ్ర - చెరుకుపల్లి : వినాయక చవితి పండుగను పురస్కరించుకొని పర్యావరణ పరిరక్షణ నినాదంతో,రసాయనక రంగులు,ప్లస్టఆఫ్ పారిస్ వంటి కాలుష్య రకాలకు బదులుగా వెంటనే నీటిలో కలిసిపోయి స్వచ్ఛమైన మట్టి,మొక్కలు పెరిగేలా ఓ విత్తనంతో తయారుచేసిన అంకుర గణపతి ప్రతిమలను మండల తెలుగుదేశం పార్టీ పంపిణీ చేసింది.రాష్ట్ర మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆదేశాల మేరకు పర్యావరణ పరిరక్షణకు పార్టీ కార్యకర్తలతో కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు దివి రాంబాబు,పూసడపు కుమారస్వామి, పిట్టు శ్రీనివాసరెడ్డి,విశ్వం శెట్టి శ్రీనివాసరావు,నాగుల పున్నారావు,కందుల వెంకటేశ్వరరావు,వీరంకి వెంకట శివ,లచ్చి రామారావు,సొంటి కోటయ్య, రావూరి అప్పయ్య,సనక శ్రీనివాసరావు,పూసడప్పు రామకృష్ణ,మతి పవన్ తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాలు తనిఖీ

విశాలాంధ్ర - జె.పంగులూరు : మండలంలోని ఎరువుల అమ్మకాల కేంద్రాలను మంగళవారం జె.పంగులూరు తహసీల్దార్ పోపూరి సింగారావు ఆధ్వర్యంలోని మండల టాస్క్ ఫోర్స్ కమిటీ తనిఖీలు నిర్వహించారు. ముందుగా పంగులూరులోని మన గ్రోమోర్ ఎరువుల కేంద్రాన్ని తనిఖీ చేయగా 417 ఏరియా బస్తాలు నిల్వ ఉన్నాయని అవి స్టాక్ రికార్డులతో సరిపోయాయని తెలిపారు.అనంతరం రేణింగవరంలోని జయ ఆగ్రో ఏజెన్సీస్ ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేయగా అక్కడ ఎలాంటి యూరియా నిల్వలు లేవని నిర్ధారించారు. తహసీల్దార్‌తో పాటు టాస్క్ ఫోర్స్ కన్వీనర్ మండల వ్యవసాయ అధికారి డి.సుబ్బారెడ్డి సభ్యులు పాల్గొన్నారు.

కిడ్నీ బాధితుడికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం కోసం ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఎల్లప్పుడు ముందుంటుందని ఆర్గనైజేషన్ కార్యదర్శి బత్తుల సురేష్ అన్నారు.కిడ్నీ వ్యాధితో బాధపడుతూ వైద్యం చేయించుకోవడానికి కూడా సరైన ఆర్థిక స్తోమత లేని బాపట్ల మండలం మరుప్రోలువారిపాలెంకు చెందిన కిడ్నీ బాధితుడు విజయ్‌కు ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో రూ.5000 ఆర్థిక సహాయాన్ని మంగళవారం అందజేశారు. గౌరవ అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు,అధ్యక్షుడు బండ్రెడ్డి గోపి,కోశాధికారి జోగి సువర్ణరాజు, మద్దిబోయిన గోపి,బండ్రెడ్డి అంకమ్మరావు,షేక్ సుభాని,రెయిన్ బో చంద్రశేఖర్,బొగ్గవరపు శివ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో కిచెన్ గార్డెన్స్ ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర - కర్లపాలెం : మండలంలోని యాజలి ఉన్నత పాఠశాలలో కిచెన్ గార్డెన్ ఇంకా ఉత్తమమైనదనిగా చేయాలని జిల్లా విద్య అకడమిక్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ నాగిరెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యాజలిను ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల ఖాళీ స్థలంలో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చక్కగా చేసి కాసిన కూరగాయలను విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో ఉపయో గించాలని పాఠశాల సిబ్బందిని ఆయన ఆదేశించారు. మండల విద్యాశాఖ అధికారులు ఎం.మనోరంజని, ఎన్.విజయశ్రీ ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు

అమెరికా ఆంక్షలను తిప్పికొట్టాలి

- రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రంపై ఒత్తిడి తేవాలని డిమాండ్
- వ్యవసాయ రంగాన్ని దెబ్బతీస్తున్న డబ్ల్యు.టి.ఓ ఒప్పందాలు
- మధ్యాహ్న భోజనం,మిలటరీ మెనూలో రొయ్యల చేర్చాలని డిమాండ్

విశాలాంధ్ర - వేటపాలెం : కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమెరికా ఆంక్షలను తిప్పికొట్టాలని ఆక్వా రైతుల రౌండ్ టేబుల్ సమావేశంలో పలువురు వక్తలు డిమాండ్ చేశారు.మండలంలోని రామన్నపేట పంచాయతీ పరిధిలో ఉన్న ఆక్వా అసోసియేషన్ కార్యాలయంలో ట్రంప్ సుంకాలు ఆక్వా రంగంపై ప్రభావం అనే అంశంపై ఆక్వా రైతు సంఘం ఏపీ రైతు సంఘం కౌలు రైతు సంఘం సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశానికి ఆక్వా అసోసియేషన్ అధ్యక్షుడు తేళ్ల రామయ్య అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం కార్యదర్శి ఎం.హరిబాబు మాట్లాడుతూ అమెరికా సుంకాలకు వ్యతిరేకంగా రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రంపై ఒత్తిడి తేవాలన్నారు.ప్రపంచీకరణ నేపథ్యంలో డబ్ల్యుటిఒ ఒప్పందాల వల్ల పూర్తిగా వ్యవసాయ ఆధారిత దేశం కావడంతో తీవ్రంగా నష్టపోతామని ఆనాడే ప్రభుత్వాలకు సూచించడం జరిగిందని,ఇప్పుడు దాని ప్రభావం ఈ రూపంలో కనిపిస్తుందన్నారు.అమెరికా అధ్యక్షులు ట్రంప్ సుంకాలు విధించడం దారుణమైన చర్యగా ఆయన అభివర్ణించారు.ఆక్వా రంగాన్ని వ్యవసాయ రంగంగా గుర్తించాలని ప్రభుత్వాన్ని గతంలోనే డిమాండ్ చేసినట్లు చెప్పారు.అమెరికా మన దేశం ఎగుమతులపై భారీ సుంకాలు విధించడం వల్ల వ్యవసాయం,అనుబంధ రంగాలపై తీవ్ర ప్రభావం నెలకొందన్నారు. సమావేశం అధ్యక్షుడు తేళ్ల రామయ్య మాట్లాడుతూ రొయ్యలు కొనుగోలు ఫీడ్ తయారీ పిల్ల సప్లై కంపెనీలు వివిధ రాజకీయ నాయకుల కనుసన్నల్లో నడుస్తున్నాయని, ప్రభుత్వాలు వారితోనే చర్చలు సంప్రదింపులు జరిపి సామాన్య రొయ్యల రైతులకు గిట్టుబాటు ధరలు అందకుండా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఆమంచి స్వాములు శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆక్వా రైతులకు విద్యుత్ యూనిట్ ధర ఒకటిన్నర రూపాయి గా నిర్ణయించాలని,ఫీడ్ ముడి పదార్థాల రేట్లు తక్కువగా ఉన్నా కంపెనీలు రేట్లు తగ్గించకపోవడం పట్ల ఆయన ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు. పల్లపోలు శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశీయ మార్కెట్‌ను పెంచుకునే విధంగా ప్రభు త్వాలు కృషి చేయాలని, ప్రభుత్వాలు మధ్యాహ్న భోజనం పథకం హాస్టల్స్ మిలిటరీ మెనూలలో రొయ్యలను చేర్చాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు సంఘం నాయకులు సూర్యనారాయణ ప్రకాశం జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు జె.జయంతి బాబు,బాపట్ల జిల్లా రైతు సంఘం అధ్యక్షులు తలపల రామారావు,కౌలు రైతు సంఘం కార్యదర్శి పి.కొండయ్య,చీరాల డివిజన్ సిఐటియు నాయకులు నలతోటి బాబురావు, సిఐటియు మండల నాయకులు మచ్చ అయ్యప్ప రెడ్డి, రొయ్యల రైతులు రాంబాబు,జరుగుల రమేష్, జగదీష్,ముంగర వెంకటరామయ్య, మోటుపల్లి శంకర్,మద్దినేని శ్రీనివాసరావు,ఆదియా చీరాల ప్రాంతంలోని ఆక్వా రైతులు,వ్యాపారులు ఫీడ్ ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల గోడౌన్లు పరిశీలన

విశాలాంధ్ర - వేమూరు : ఎరువుల దుకాణదారులు రైతులకు కావలసిన ఎరువులను ఎమ్మార్పీ ధరలకు విక్రయించాలని మండల తహసీల్దార్ సుశీల తెలియజేశారు.మంగళవారం మండలంలోని ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా స్టాక్ వివరాలు,ఎరువులు విక్రయిస్తున్న ధరలను వారి నుంచి అడిగి తెలుసుకున్నారు.ఎరువులు అక్రమంగా నిల్వ ఉంచిన వారిపై కేసులు నమోదు చేసి చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఆమెతోపాటు మండల వ్యవసాయ అధికారి ప్రేమ్ సాగర్,ఏఎస్సై కుమారస్వామి,ఇతర అధికారులు ఉన్నారు.

మదర్ థెరిసా సేవానిరతి అజరామరం

విశాలాంధ్ర - సంతమాగులూరు : మానవత్వానికి మించిన సంపద లేదని ప్రపంచానికి చాటిచెప్పిన కరుణామూర్తి,నోబెల్ శాంతి బహుమతి, భారతరత్న మదర్ థెరిసా అని గ్రంథ పాలకుడు బాదం విజయభాస్కర్ రెడ్డి తెలిపారు. మంగళవారం సంతమాగులూరు శాఖ గ్రంథాలయంలో మదర్ థెరిసా జయంతిని నిర్వహించారు. ముందుగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కడో ఆస్ట్రేలియాలో జన్మించిన మదర్ థెరిసా భారత పౌరసత్వం పొంది అభాగ్యులు,అనాథలను,రోగులను అక్కున చేర్చుకుని వారికి అన్నీతానై సేవలు అందించారని ప్రశంసించారు. ఆమె స్ఫూర్తితో పేదలకు మనకు ఉన్నంతలో సాయం అందించినందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

మాజీ సైనికుడి పార్థీవదేహానికి నివాళులు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : మాజీ సైనికుడు యేనుముల వెంకటేశ్వరరావు అకాల మృతి చెందడంతో ఆయన మృతదేహానికి మాజీ సైనిక సభ్యులుతో కలసి రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.నందిరాజు తోట గ్రామంలో యేనుముల వెంకటేశ్వరరావు మృత దేహంపై మాజీ సైనికులతో కలిసి జాతీయ జెండాను కప్పి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి గౌరవ వందనం చేశారు.మాజీ సైనికులు వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేసి,ఎలాంటి అవసరం ఉన్నా సంప్రదిస్తే అన్ని వేళలా అండగా ఉంటాము అని భరోసా కల్పించారు.నివాళులు అర్పించిన వారిలో బాపట్ల అసోసియేషన్ అధ్యక్షులు పుట్టా ఆదిశేషారెడ్డి,ఉపాధ్యక్షులు చలికొండ వెంకట కృష్ణారావు,జనరల్ సెక్రటరీ షేక్ మొహినుద్దీన్, జాయింట్ సెక్రటరీ పీటా సారథి,రాష్ట్ర కమిటి గౌరవ సలహాదారులు సుంకర శేషగిరిరావు, సీనియర్ మాజీ సైనికులు ఎం.ఏడుకొండపరావు, కె.ఆంజనేయులు,పసుపులేటి ప్రసాద్,డి. వెంకటేశ్వర్లు,రుక్మధర రావు, బాలా వెంకట కృష్ణా రెడ్డి,బోలగాని శ్రీనివాసరావులు ఉన్నారు.

చట్టాలపై అవగాహన

విశాలాంధ్ర - బాపట్ల : చట్టాలపై,బాల్య వివాహాలు,మైనర్ పిల్లలు గర్భం ధరించడం ద్వారా జరిగే నష్టాల గురించి బాపట్ల మండల న్యాయ సేవాధికార కమిటీ ప్యానల్ లాయర్ దగ్గుమల్లి కిరణ్ కుమార్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. చట్టపరమైన సమస్యలపై బాపట్ల మండల లీగల్ సెల్ అథారిటీ చైర్మన్ కే.శ్యాంబాబు ఆదేశాల మేరకు ఆంధ్ర కేసరి నగర్‌లో నిర్వహించారు. పారా లీగల్ వాలంటీర్లు పొందుగుల ప్రసాద్,నల్లమోతు శామ్యూల్ జాన్సన్ పాల్గొన్నారు.